VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

6 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం. 203 A

DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD
NEWS PAPER RECORDS
FILE COPY
701370

'విశాలాంధ్ర' పత్రిక

చందా వివరాలు

	విజయవాడ్వారా	పోస్టువ్వారా
సంవత్సరం ...	28 00 ...	30 00
ఆరు మాసాలు ...	14 00 ...	15 00
మూడు మాసాలు ...	7 00 ...	7 75
ఒక మాసం ...	2 40 ...	2 60

విశాలాంధ్ర

సంపుటి 12 | విజయవాడ • 22 మార్చి 1963 • శుక్రవారం | సంచిక 342



కార్మికుల హక్కులపై దాడికి అత్యావసర పరిస్థితి దుర్వినియోగం

పరిశ్రమాధిపతులు, ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరిపై శ్రీ పర్వా సత్యనారాయణ నిశిత విమర్శ

విజయవాడ, శ్రీకాకుళం ఆసుపత్రుల నిర్మాణం

ఈ ఏడు కేటాయింపులు జరిగినట్లు వైద్యశాఖామంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 20

వైద్య, ఆరోగ్యశాఖల మంత్రి శ్రీ పై శివరామప్రసాద్ నేడు శాసనసభలో తమ శాఖల కింద 10.4 కోట్ల రూపాయల పద్దును ప్రవేశపెడుతూ, 1963-64 సంవత్సరకాలంలో విజయవాడ ఆసుపత్రి నిర్మాణానికి రు. 2.3 లక్షల రూపాయలు, శ్రీకాకుళంజిల్లా కేంద్ర ఆసుపత్రి నిర్మాణానికి 2 లక్షల రూపాయలు కేటాయించ తలపెట్టినట్లు వివరించారు.

మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాలోనూ నల్లగొండ, శ్రీకాకుళం కేంద్రాల్లో ఆసుపత్రుల స్థలాల సేకరణ కోసం 8.8 లక్షల రూపాయల మేరకు పూర్వపు అంచనాలను హెచ్చించినట్లు తెలియ జేశారు.

1962-63 సంవత్సరంలో రాష్ట్రమంతటా యిప్పటున్న 25 ప్రాథమిక వైద్య కేంద్రాలకు తోడుగా మరో 66 కేంద్రాలను స్థాపించ తలపెట్టామన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతమున్న వైద్య కళాశాలలలో 850 సీట్లకు మరో 150 సీట్లను అదనంగా పెంచుతున్నారు, నర్సింగ్ కళాశాలలో మరో 25 స్థానాలను హెచ్చించ తలపెట్టినట్లు ఆయన చెప్పారు. తృతీయ ప్రణాళికాకాలంలో ప్రతి జిల్లా ఆసుపత్రిలోనూ రోగుల పడకల సంఖ్య 250 వరకు పెంచడం జరుగుతుందన్నారు.

1961-62 సంవత్సరాంతానికి రాష్ట్రంలో మొత్తం 8 కుష్ఠువ్యాధి చికిత్సా కేంద్రాలు అదనంగా ఏర్పడినట్లు, మహబూబ్‌నగర్, తూర్పు గోదావరి, శ్రీకాకుళం జిల్లాల్లోనూ, గన్నవరం తాలూకాలోనూ కుష్ఠు వ్యాధి హెచ్చుగా వున్నందున ఒక ప్రత్యేక వైద్యాధికారిని నియమించామని, 2వ ప్రణాళికాంతానికి మొత్తం 50 చికిత్సా కేంద్రాలను యేర్పాటు చేసినట్లు తెలిపారు.

మనరాష్ట్రంలోని పుటపర్తి చికిత్సా ఆసుపత్రిలో పడకల సంఖ్య తృతీయ ప్రణాళికాంతానికి 250 వరకు పెంచ తలపెట్టామన్నారు.

ఇ.ఎస్.ఐ పథకం క్రింద 1962-63 లో 8 ఆసుపత్రులను హైదరాబాద్‌లో ప్రారంభించారనీ, తెలంగాణా ప్రాంతంలోని ఆసుపత్రులను అభివృద్ధి చేశారనీ, తెలంగాణాలో తొమ్మిది, ఆంధ్రప్రాంతంలో మూడింటిని కొత్తగా యేర్పాటు చేశామని చెప్పారు. ఈ సంవత్సరంలో యీ పథకం క్రింద పారిశ్రామిక చికిత్స, కుష్ఠువైద్యం, తదితర విషయాల్లోకూడా ప్రత్యేక చికిత్సా సౌకర్యాలు కల్పించ తలపెట్టామన్నారు ఈ పథకం క్రింద నిర్వహించుకున్న ఆసుపత్రులన్నిటికి స్వంతి భవనాలు నిర్మించేటందుకు సుమారు 26 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందనీ, యీ మొత్తాన్ని ఇ.ఎస్.ఐ సంస్థవారే భరిస్తారని చెప్పారు.

ఆయుర్వేద విద్యాశాఖం యీ సంవత్సరం 8.96 లక్షల రూపాయలు కేటాయించదలచామని చెప్పారు.

మశూచివ్యాధి నిర్మూలనకోసం ఒక విస్తృత ప్రణాళిక రూపొందించామన్నారు.

పంతానానికోసం ఆపరేషన్లు జరపడం కోసం కొన్ని పంచార కేంద్రాలను యీ సంవత్సరం ప్రారంభించుతామన్నారు.

శ్రీశైలం నీటిసరఫరా స్కీము అభివృద్ధి చేయబడుతుందనీ, తిరుమల దేవస్థానం మంచినీటి వసతి కల్పనకోసం కేంద్ర ప్రభుత్వం 80 వేల రూపాయలు మంజూరు చేసిందని మంత్రి వివరించారు.

వివిధ ప్రాంతాలలో నిటిలో క్లోరిన్ కలపడం ద్వారానూ విస్తృతంగా టీకాలు వేయించడం ద్వారానూ కలరా నిరోధక ఇర్యలు తీసుకోబడుతున్నవని ఆయన తెలిపారు.

పదిహేండు అధికార బిల్లులను ఆమోదించిన తర్వాత జమ్మూ కాశ్మీర్ శాసనసభ నిరవధికంగా వాయిదా పడింది

ఫ్రెంచి అణ్వస్త్ర పరీక్షకు ఆఫ్రికాదేశాల ఆగ్రహం

రైలుతో బస్సుఢీకొని ఒక వ్యక్తి మరణం

తిరుపతివద్ద దుస్సంఘటన

తిరుపతి, మార్చి 21

నేటి ఉదయం ఇంద్రగిరి - తిరుపతి స్టేషన్ల మధ్య, ప్రయాణం చేస్తున్న ఒక రైలుబండి ఇంజనుతో, ప్రయాణీకుల బస్సు ఒకటి ఢీకొన్నది. ఒక స్త్రీ మరణించింది. ఇరవై ఇద్దరు ప్రయాణీకులకు గాయాలు తగిలినట్లు.

ఒక లెవెల్ క్రాసింగ్ వద్ద యీ దుర్ఘటన జరిగింది.

గాయపడినవారందరినీ ఆస్పత్రిలో చేర్చారు. రైలు తన ప్రయాణం సాగించింది

మరణించిన వ్యక్తి కుటుంబానికి, గాయపడినవారికి రైల్వేవారు నష్టపరిహారం ఇచ్చే ఏర్పాటు చేశారు.

ధర్మసాగర్ రైతులపై కాల్పులకు ముఖ్యమంత్రి సమర్థన

హైదరాబాద్, మార్చి 21

ప్రభుత్వం అనాదరదర్శనకు మానూ పూగశోదని రాష్ట్ర ముఖ్యమంత్రి వరంగల్ జిల్లా ధర్మసాగరంవద్ద రైతులపై పోలీసుల కాల్పులను సమర్థిస్తూ యీరోజు శాసనసభలో ప్రసంగించారు.

ధర్మసాగర్ చెరువుకింద గుమిగూడిన రైతులను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు కాల వలసివచ్చిందంటే, గాలిలోనికి మాత్రమే తుపాకులు కాల్చినట్లు పోలీసు అధికారి సమయస్ఫూర్తిని ఆయన అభినందించారు.

ధర్మసాగర్ చెరువు కింద 3,500 ఎకరాల భూమిని పారుచేస్తున్న రైతాంగం పంటలకు నీరులేక కటకట పడుతున్నారనీ, యీ నీటికి వరంగల్ పట్టణానికి సరఫరా చేస్తున్నందువల్ల రైతులకు ప్రతి యేటా, నీటి విషయం యిబ్బంది కల్గుతున్నదనీ శాసనసభలో తాత్కాలిక ప్రతిపక్ష నాయకురాలు శ్రీమతి ఆరుట్ల కమలాదేవి ప్రతిపాదించిన ప్రభుత్వ దృష్టికి తెచ్చే తీర్మానానికి సమాధానంగా ముఖ్యమంత్రి పై ప్రకటన చేశారు

శ్రీమతి కమలాదేవి ఈ చెరువు నీటి విషయంలో దీర్ఘకాలంగా ఏర్పడిన తగాదాను వివరించారు.

భూమిమట్టాలాగునూ, ధర్మసాగర్ చెరువులోనికి మరలించడం ద్వారా వరంగల్ పౌర ప్రజలకు, ధర్మసాగర్ రైతాంగానికి సాగుకు కూడా నీటిని అందించడమనునది రైతుల కూడిన ఆమె ప్రస్తావించారు.

ముఖ్యమంత్రి సమాధానం యిస్తూ 1958 సంవత్సరంలోనే యీ చెరువును మున్సిపాలిటీకి యిచ్చివేయడం జరిగిందనీ, చెరువులో అదనంగా నీరున్న పుడు మాత్రమే పొలాలకు నీరివ్వడం జరుగుతుందన్నారు.

జెనీవాలో నిరాయుధీకరణచర్చ

జెనీవా, మార్చి 20

జెనీవాలో 17 దేశాల నిరాయుధీకరణ సంప్రతింపులలో 111వ సమావేశం ఈ వేళ ఉదయం ప్రారంభమయింది. నేటి సమావేశానికి భారత ప్రతినిధి ఆర్థర్ లాల్ అధ్యక్షత వహించారు.

కాకెకాబాబు అక్తిలను తీసుకొని ఆంధ్రప్రదేశ్ సర్వోదయ సాయకుడు సి.వి.రావు హైదరాబాద్ బయలుదేరారు.

ప్రాతిపదికఏర్పడినపుడే చైనాతో సంప్రతింపులు

బొంబాయి సభలో శ్రీ నెహ్రూ ప్రకటన

సంప్రతింపులకు కొన్నిప్రాతిపదిక సూత్రాలను ప్రప్రథమంగా ఏర్పరచకుండా, భారతదేశం చైనాతో ముఖాముఖి చర్చలు ఎన్నడూ జరుపదని ప్రధాని నెహ్రూ ఇక్కడ ప్రకటించారు

పరిహద్దున కాల్పులు సాగించి యుద్ధం కొనసాగక పోయినప్పటికీ భవిష్యత్తులో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదనీ, అందువలన అత్యవసర పరిస్థితిని తొలగించే సమస్యలేదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇక్కడ చౌపాతీలో జరిగిన బ్రహ్మాండమైనసభలో ప్రసంగిస్తూ, శ్రీ నెహ్రూ ఇంకా యిలా చెప్పారు:

పరిహద్దుసమస్యను మధ్యవర్తిత్వ తీర్పుకు నివేదించాలనీ, లేదా, అంతర్జాతీయకోర్టుకు నివేదించాలనీ భారతదేశం చేసిన ప్రతిపాదనను చైనా నిరాకరించింది చైనా కొలంబో ప్రతిపాదనలను మొత్తంగా ఆమోదించలేదు.

వీటన్నిటిని బట్టి చైనా ఏదో ఒక ఉద్దేశ్యంతో ఉన్నది. చైనా భారతదేశం మెడలు వంచాలని చూస్తున్నది కాని, అదెన్నడూ జరగదు.

కొలంబో ప్రతిపాదనలు వాటంతటవిగా సమస్యకుపరిష్కార మార్గం కాబోవు కాని ఉభయ దేశాల మధ్య సంప్రతింపులు ప్రారంభం కావడానికి అనువైన వాతావరణాన్ని అవి సృష్టించాయి. సంప్రతింపుల ఫలితం ఎలావుంటుందో ముందుగా చెప్పజాలం

టిబెట్టులో చైనా ఆధిపత్యం వహించినప్పటినుండీ, మన సరిహద్దుకు ప్రమాదం ఏర్పడినా, మనం చైనాతో స్నేహాన్ని సాగించాం. కాని చైనా మన స్నేహానికి ద్రోహం తలపెట్టి, ఆకస్మికంగా దాడి చేసింది" అని నెహ్రూ చెప్పారు.

ఆసియాపై చైనా తన ఆధిక్యతను ఏర్పరచుకోవడానికి ఉద్యోగంతో ఉన్నదంటూ శ్రీ నెహ్రూ ఇంకా ఇలా చెప్పారు.

ఈ పరిస్థితిలో, చైనాతనకో భారతదేశం యుద్ధముఖి వర్గాలు జరపాలని కోరుకూడాయి. మామూలు పరిస్థితులలో అయితే భారతదేశం ఏ దేశంతోనైనా యుద్ధముఖి చర్చలు జరపడానికి సిద్ధమే కాని, చైనా గత ప్రవర్తన దృష్ట్యా ప్రప్రథమంగా కొన్ని ప్రాతిపదిక సూత్రాలను ఏర్పరచుకోకుండా భారతదేశం చైనాతో ఎట్టి సంప్రతింపులను ప్రారంభించేది లేదన్నారు.

అత్యవసర పరిస్థితిని తొలగించేది లేదు

ఈ సరిహద్దున కాల్పులు సాగుతుండకపోయినా, భవిష్యత్తులో ఏమి జరిగేదీ ఎవరూ చెప్పజాలరు అందువలన, ఇప్పుడు అత్యవసర పరిస్థితిని తొలగించేది లేదని స్పష్టం చేశారు

ఒకసారి చైనా నమ్మక ద్రోహం తలపెట్టినపుడు, చైనా మరలా విధంగా చేయదని నమ్మకం లేదు అందువలన దీర్ఘకాల ప్రాతిపదికపై మనం సన్నాహాలు చేసుకోవాలన్నారు.

అత్యవసర పరిస్థితిని రద్దు చేయనందుకు ప్రభుత్వాన్ని విమర్శించేవారికి శ్రీ నెహ్రూ జవాబుచెబుతూ, ఈ విమర్శకులే మనం చైనాతో కక్షితంతిగా యుద్ధం సాగించాలనడం చిత్రమన్నారు. "మనం ఈ యుద్ధాన్ని మరో దేశానికి అప్పగించాలని వీరి ఉద్దేశం ఇది అర్థరహితం. ఎందువలనంటే, ఒకరి యుద్ధాన్ని కొనసాగించే పూర్తిభారాన్ని మరో దేశం ఏదీ తీసుకోజాలదు మన కట్టి దృఢ నిశ్చయం లేకపోతే, మరో దేశం ఆ పని చేయడానికి సిద్ధంగా లేదని

(మిగతా 8వ పేజీలో)

కమ్యూనిస్టు డివెన్యూల విడుదలకు ఆందోళన

ఏప్రిల్ 3 నుండి 10వ తేదీవరకూ సభలూ, పరేగింపులూ జరపాలని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 20

ఆంధ్రప్రదేశ్‌లో ఇంకనూ నిష్కారణంగా డిటెన్షన్‌లో నిర్బంధించబడివున్న 23 గురు కమ్యూనిస్టు ప్రముఖుల విడుదలకోసం పెద్ద ఎత్తున ఆందోళన చేయాలనీ, ఇందుకోసం ఏప్రిల్ మూడో తేదీనుండి పదవ తేదీవరకూ ఒక వారంరోజులు డిటెన్యూల విడుదల కొరకు రాష్ట్రమంతటా సభలూ పూరేగింపులూ జరపాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి, పార్టీ కమిటీ లన్నింటికి ఆదేశించుతోంది

ఈ సందర్భంలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గం యీ క్రింది ప్రకటన చేస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లో ఇంకనూ 23 గురు కమ్యూనిస్టు ప్రముఖులు ప్రభుత్వం నిష్కారణంగా నిర్బంధంలో వుంచింది ఎన్నిసార్లు ముఖ్యమంత్రిగారికి రాయబారాలు పెట్టినప్పటికీ ఆలోచిస్తామని చెప్పడంతప్ప క్రియామాత్రమేమీ లేదు. ఇప్పటికే అనేక పెట్రేగాములు, తీర్మానాలు, మహాశ్రు ప్రభుత్వానికి పంపబడినవి ఇంకా బ్రహ్మాండమైన ప్రజాందోళన సాగించితీరవలసి వస్తుందని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి డిటెన్యూల విడుదల కోసం రాష్ట్రవ్యాపితంగా ఆందోళన చేయడానికి 1963 ఏప్రిల్ 3 నుండి 10 వరకు ఒక వారాన్ని ఏర్పరచింది పార్టీకమిటీలు ఈ వారంలో విస్తృతంగా పూరేగింపులూ, బహిరంగ సభలూ జరిపి, తీర్మానాలు చేసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి పంపాలి డిటెన్యూల విడుదలకు జరిగే ఆందోళనకు సంబంధించిన వార్తలను వెంటవెంటనే "విశాలాంధ్ర" పత్రికకు పంపాలి.

పారిశ్రామిక ఒప్పందాన్ని పాటిస్తూ రక్షణకృషికి కార్మికవర్గం అపార త్యాగంచేస్తున్నదని స్పష్టీకరణ

హైదరాబాద్, మార్చి 21

పారిశ్రామిక శాంతి ఒప్పందానికి బద్ధితంగా కట్టుబడి కార్మికవర్గం రక్షణ కృషికి తోడ్పడటమేకాక, ఎంతో త్యాగం చేసి రక్షణనిధికి వసూళ్ళను సేకరించిందని, కాని, ఈ ఒప్పందంలో భాగస్వాములైన ప్రభుత్వమూ, మేనేజిమెంటు మాత్రం తమవంతు బాధ్యతను ఏమాత్రము నిర్వర్తించలేదని, కార్మిక నాయకుడు, శ్రీ పర్వా సత్యనారాయణగారు నేడు శాసనసభలో కార్మిక పద్దుపై జరిగిన చర్చను ముగిస్తూ తీవ్రంగా విమర్శించారు.

మేనేజిమెంటు అత్యవసర పరిస్థితిని తన స్వప్రయోజనాల కుపయోగించుకుని కార్మికుల హక్కులపై దాడిచేస్తుండగా, ప్రభుత్వం ఏమీ పట్టనట్లు ప్రేక్షకునివలె చూస్తూ ఊరుకున్నదని శ్రీ సత్యనారాయణగారు వివరించారు

జీవిత ప్రమాణం విపరీతంగా పెరిగిపోయినా, కార్మికులు దేశక్షేమమును దృష్ట్యా ఎంతో ఆత్మనిగ్రహం ప్రదర్శించినా, యజమానుల అత్యవసర పరిస్థితిని ఆయుధంగా తీసుకొని, కార్మికులను కష్టపెట్టే చర్యలకు పూనుకొన్నారు. ప్రభుత్వంకూడా తనచేతిగానితనాన్ని ప్రదర్శించి, ఉపేక్ష చూపించి, పారిశ్రామిక వేత్తలమాట ఒత్తిడితీసుకొని వచ్చి పారిశ్రామిక శాంతితీర్మానంఅమలు పరిచేటట్లు చేయలేక పోయింది."

గత డిశంబరు 10వ ప్రాంతాల్లో ఫ్యాక్టరీ యజమానులు, కార్మిక సంఘం ప్రతినిధులు సమావేశమై అత్యవసర పరిస్థితి కాలంలో కార్మికుల రిట్రెంచిమెంటు జరగరాదని ఒప్పందం చేసుకోగా నేడు యజమానులు ఆ ఒప్పందానికి తిలోదకాలు యిచ్చి కార్మికులను తొలగించడం ప్రారంభించారు.

కార్మికులు సహకారం నిరాకరణవైఖరి అవలంబిస్తోంది

సింగరేణి కార్మికులకోసం ఏర్పాటు చేయబడ్డ వినియోగ సరఫరా సహకార సంఘాల వివరాలు చూడండి ఈ సంఘాలకు కేంద్ర బొగ్గు కార్మికుల సంక్షేమ నిధివారు కొన్ని వేల రూపాయల అప్పులివ్వడానికి సంసిద్ధం కాగా, రాష్ట్ర ప్రభుత్వ సహకారశాఖ ఈ విషయంలో యీనాటికీ ఎలాంటి శ్రద్ధతీసుకోలేదు"

అటు మేనేజిమెంటు ఆయన పారిశ్రామిక సంబంధాలవిషయం ప్రస్తావిస్తూ, మంత్రిగారి చల్లని కన్ను ఏ కార్మిక సంఘం మీద పడుతుందో, అది నివేదించిన సమస్యల్నీ పారిశ్రామిక ట్రిబ్యునల్‌కి పంపబడుతున్నాయనీ ఇందుకు కోహినూర్ గ్లాస్ ఫ్యాక్టరీ ఉదంతమే నిదర్శనమని ఆయన అన్నారు. మరొకవైపు ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ కార్మికసంఘానికి, కార్పొరేషన్ మేనేజిమెంటుకు మధ్య ఇంటి అద్దెలకు సంబంధించి ఏర్పడ్డ వివాదాన్ని ట్రిబ్యునల్‌కు పంపడానికి మంత్రిగారు నిరాకరించారని, లాయిడ్ జెడ్ (ప్రొడక్ట్స్, కంపెనీ విషయంలో కూడా అంతే జరిగిందని, కాగా మంత్రిగారు ఇలా వివక్ష ప్రదర్శించడలసిన అవసరం మేమిటని శ్రీ పర్వా ప్రశ్నించారు.

దీనికంతకూ కారణం కార్మిక మంత్రి ప్రభుత్వం కూడా తమకున్న అధికారాన్ని వినియోగించి తమ అభిమాన (ఐ.ఎన్.టి.యు.సి-సం) కార్మిక సంఘాలను బలపర్చి, కార్మికులలో ఆ సంఘాలకు బలంలేకపోయినా, కొంత స్థానం కల్పించాలనే తాపత్రయమేనని ఆయన విశదంచేశారు. మంత్రిగారు ఈ విధంగా పక్షపాతపు బుద్ధితో వ్యవహరించడంవల్లనే, ఈ అన్యాయాలు జరుగుతున్నాయని శ్రీ పర్వా చెప్పారు.

వ్యవసాయకార్మికుల ఉపయోగార్థం కనీస వేతనాలచట్టాన్ని తయారుచేయబడ్డ ఎంప్లాయీస్ పూర్తుగా గడుస్తున్నా, దాన్ని అమలు పరచడానికి ప్రభుత్వం యీనాటికీ పూనుకోలేదనీ, అలాగే బీడీ పరిశ్రమలో గల బాదాపు లక్షమంది కార్మికుల సౌకర్యార్థం తయారు చేయబడ్డ కనీస వేతనాలచట్టాన్ని ఈ నాటికీ అమలుపరచలేదనీ ఆయన విమర్శించారు.

కార్మికుల కుపయోగపడే చట్టాల అమలుకోసం ప్రస్తుతంవున్న ఇన్‌స్పెక్షన్ సంఖ్య పెంచాలని సూచించారు.

పారిశ్రామికయుద్ధాన్ని అన్ని పక్షాల సంస్థలు అమలు పరిచేలా చూడవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వంపై కలదనీ, కార్మికశాఖ స్థాయిని, అధికారాన్ని పెంచాలని ఆయన సూచించారు.

కార్మికులు పస్సుల్లో వుండగా ప్రమాదాలకు గురికాకుండా యజమానులు తగు రక్షణ కలిగించాలన్నారు.

రహదార్లశాఖ సిబ్బందికి ఒక ఒక సంఘం ఉంది. అలాగే ఆంధ్ర పైంటిఫిక్ కంపెనీ పనివారికి కూడా, అయినా ప్రభుత్వం యీ సంఘాలను ఎందువల్ల గుర్తించిందో అర్థంకావటంలేదు

విజయవాడ మున్సిపాలిటీ కార్మికులకు కాంపెన్సేటరీ అలవెన్సు యివ్వాలని ఆయన కోరారు.

శ్రీ పర్వా తన ప్రసంగం ముగిస్తూ ఆల్విన్ మెటల్ ఫ్యాక్టరీ కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, పారిశ్రామిక శాంతి తీర్మానాన్ని తాము కట్టుబడి ఉండవలసిన అవసరం లేదని బహిరంగంగా ప్రకటించారని, యజమానులు ఉత్పత్తి కమిటీలను గాని వర్క్స్ కమిటీలను గాని ఏర్పాటుచేయడానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని, అందువల్ల ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీపై తగు శిక్షా చర్య తీసుకోవాలని డిమాండు చేశారు.

అటుపిమట ఆయన ఆల్విన్ మెటల్ ఫ్యాక్టరీ, ఆంధ్రా పైంటిఫిక్ కంపెనీ, సహకార యిరోనిరాకరణవైఖరి అవలంబిస్తోంది

సింగరేణి కార్మికులకోసం ఏర్పాటు చేయబడ్డ వినియోగ సరఫరా సహకార సంఘాల వివరాలు చూడండి ఈ సంఘాలకు కేంద్ర బొగ్గు కార్మికుల సంక్షేమ నిధివారు కొన్ని వేల రూపాయల అప్పులివ్వడానికి సంసిద్ధం కాగా, రాష్ట్ర ప్రభుత్వ సహకారశాఖ ఈ విషయంలో యీనాటికీ ఎలాంటి శ్రద్ధతీసుకోలేదు"

అటు మేనేజిమెంటు ఆయన పారిశ్రామిక సంబంధాలవిషయం ప్రస్తావిస్తూ, మంత్రిగారి చల్లని కన్ను ఏ కార్మిక సంఘం మీద పడుతుందో, అది నివేదించిన సమస్యల్నీ పారిశ్రామిక ట్రిబ్యునల్‌కి పంపబడుతున్నాయనీ ఇందుకు కోహినూర్ గ్లాస్ ఫ్యాక్టరీ ఉదంతమే నిదర్శనమని ఆయన అన్నారు. మరొకవైపు ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ కార్మికసంఘానికి, కార్పొరేషన్ మేనేజిమెంటుకు మధ్య ఇంటి అద్దెలకు సంబంధించి ఏర్పడ్డ వివాదాన్ని ట్రిబ్యునల్‌కు పంపడానికి మంత్రిగారు నిరాకరించారని, లాయిడ్ జెడ్ (ప్రొడక్ట్స్, కంపెనీ విషయంలో కూడా అంతే జరిగిందనీ, కాగా మంత్రిగారు ఇలా వివక్ష ప్రదర్శించడలసిన అవసరం మేమిటని శ్రీ పర్వా ప్రశ్నించారు.

దీనికంతకూ కారణం కార్మిక మంత్రి ప్రభుత్వం కూడా తమకున్న అధికారాన్ని వినియోగించి తమ అభిమాన (ఐ.ఎన్.టి.యు.సి-సం) కార్మిక సంఘాలను బలపర్చి, కార్మికులలో ఆ సంఘాలకు బలంలేకపోయినా, కొంత స్థానం కల్పించాలనే తాపత్రయమేనని ఆయన విశదంచేశారు. మంత్రిగారు ఈ విధంగా పక్షపాతపు బుద్ధితో వ్యవహరించడంవల్లనే, ఈ అన్యాయాలు జరుగుతున్నాయని శ్రీ పర్వా చెప్పారు.

వ్యవసాయకార్మికుల ఉపయోగార్థం కనీస వేతనాలచట్టాన్ని తయారుచేయబడ్డ ఎంప్లాయీస్ పూర్తుగడుస్తున్నా, దాన్ని అమలు పరచడానికి ప్రభుత్వం యీనాటికీ పూనుకోలేదని, అలాగే బీడీ పరిశ్రమలో గల బాదాపు లక్షమంది కార్మికుల సౌకర్యార్థం తయారు చేయబడ్డ కనీస వేతనాలచట్టాన్ని ఈ నాటికీ అమలుపరచలేదనీ ఆయన విమర్శించారు.

కార్మికుల కుపయోగపడే చట్టాల అమలుకోసం ప్రస్తుతంవున్న ఇన్‌స్పెక్షన్ సంఖ్య పెంచాలని సూచించారు.

పారిశ్రామికయుద్ధాన్ని అన్ని పక్షాల సంస్థలు అమలు పరిచేలా చూడవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వంపై కలదనీ, కార్మికశాఖ స్థాయిని, అధికారాన్ని పెంచాలని ఆయన సూచించారు.

కార్మికులు పస్సుల్లో వుండగా ప్రమాదాలకు గురికాకుండా యజమానులు తగు రక్షణ కలిగించాలన్నారు.

రహదార్లశాఖ సిబ్బందికి ఒక ఒక సంఘం ఉంది. అలాగే ఆంధ్ర పైంటిఫిక్ కంపెనీ పనివారికి కూడా, అయినా ప్రభుత్వం యీ సంఘాలను ఎందువల్ల గుర్తించిందో అర్థంకావటంలేదు

విజయవాడ మున్సిపాలిటీ కార్మికులకు కాంపెన్సేటరీ అలవెన్సు యివ్వాలని ఆయన కోరారు.

శ్రీ పర్వా తన ప్రసంగం ముగిస్తూ ఆల్విన్ మెటల్ ఫ్యాక్టరీ కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, పారిశ్రామిక శాంతి తీర్మానాన్ని తాము కట్టుబడి ఉండవలసిన అవసరం లేదని బహిరంగంగా ప్రకటించారని, యజమానులు ఉత్పత్తి కమిటీలను గాని వర్క్స్ కమిటీలను గాని ఏర్పాటుచేయడానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని, అందువల్ల ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీపై తగు శిక్షా చర్య తీసుకోవాలని డిమాండు చేశారు.

అటుపిమట ఆయన ఆల్విన్ మెటల్ ఫ్యాక్టరీ, ఆంధ్రా పైంటిఫిక్ కంపెనీ,

చైనా పార్టీపై చేసిన విమర్శల ప్రచురణ

పీపుల్స్ డైలీలో

పెకింగ్, మార్చి 21

చైనా కమ్యూనిస్టుపార్టీపై వివిధ దేశాల కమ్యూనిస్టుపార్టీలు చేస్తున్న దాడులకు వరుసగా చైనా పార్టీ పత్రిక పీపుల్స్ డైలీలో ప్రచురించడానికి ప్రాతిపదికగా నేడు మొదటి రెండు నోట్సులోనూ, చైనా పార్టీని విమర్శిస్తూ వివిధపార్టీల ప్రకటనలు ప్రత్యేకంగా ప్రచురించింది.

1912 నవంబరు నుండి మొత్తం 44 సోదర కమ్యూనిస్టు పార్టీల అధికార ప్రకటనలను, ఉపన్యాసాలను, ప్రచురణల ద్వారా చైనా కమ్యూనిస్టు పార్టీ, పిడివాద పార్టీ అని, వామపక్ష అవకాశవాద పార్టీ అని, మన్సూనోప విధానం అవలంబిస్తున్న పార్టీ అని, ట్రాట్స్కీ విధానాలను అవలంబిస్తున్న పార్టీ అని సోషలిస్టు విజయానికి యుద్ధమే మార్గమని భావిస్తున్న పార్టీ అని వివిధ పేర్లు తగిలించి విమర్శిస్తున్నాయని ఆ పత్రిక సంపాదకీయం పేర్కొన్నది.

1962 నవంబరు తర్వాత అటువంటి ప్రకటనలను అక్షరం తొమ్మిదిగురించామని, పాఠకులు సౌకర్యార్థం మిగతా వాటిని ఈరోజున ప్రచురిస్తున్నామని ఆ పత్రిక పేర్కొన్నది.

సోదర పార్టీల సమావేశం జరగటానికి అనుకూల వాతావరణం సృష్టించేటందుకు తాము ఇటువంటి దాడులకు సమాధానం చెప్పకుండా ఊరుకుంటున్నామని చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ సోవియట్ పార్టీకి మార్చి 9వ తేదీన వ్రాసిన లేఖలో తెలియజేసింది.

బహిరంగంగా జరిగే ఇటువంటి దాడులకు తిరిగి బహిరంగంగానే సమాధానంచెప్పేహక్కు తమకున్నదనికూడా ఆ లేఖలో పేర్కొన్నది.

సాలూరులో స్వర్ణకారుల హర్తాళ్

సాలూరు, మార్చి 20

శ్రీకాకుళంజిల్లా సాలూరులో స్వర్ణకారులు బంగారు, వెండి నగలతయారీలు ఈనెల 14, 15, 16 తేదీలలో పూర్తిగా హర్తాళ్ చేశారు. 16వ తేదీన తాలూకా తహసీల్దారు వద్దకు యాత్ర జరిపారు. మునిసిపల్ స్వర్ణకారుల నుండి ఇంటిపన్నుల బాకాయిలను నిలుపుదల చేయమని కమిషనర్‌ను కోరారు. ఆ సాయంకాలం శ్రీ వెంకటేశ్వర రిక్రియేషన్ క్లబ్‌లో శ్రీ మాశేట్టి కైలాసంగారి అధ్యక్షతను సమావేశం జరిగింది.

సింగరేణి బొగ్గుగనుల్లో పెలవారీ వేతనాలు పొందే సిబ్బంది కార్మిక సంక్షేమ నిధికి విరాళాలిచ్చేందుకు ఆదివారం కూడా పనిచేయగా, ఆ డబ్బును రక్షణ నిధికి జమకట్టలేదని, అంచేత వీరు ఆదివారం కూడా రక్షణనిధికోసం పనిచేశారా, లేక మేనేజిమెంట్లు లాభాలు పెంచడానికి పనిచేశారా? అని శ్రీ పర్వా ప్రశ్నించారు. (మి.వి.)

మొరార్జీ పన్నుల వాయిద్యానికి పామాన్యుని భరతనాట్యం

విశాలాంధ్ర

నిర్బంధ పొదుపు

మాతృదేశానికి ప్రమాదం ఏర్పడినపుడు దేశస్థులందరూ తమ తాహతు కొలది అన్ని విధాల సహాయపడటం, దేశరక్షణకు ఎన్ని త్యాగాలైనా చేయడం విధ్యుక్త ధర్మం

చైనాతో ఘర్షణ ఏర్పడినపుడు భారత ప్రజానీకం అలాంటి ఉత్సాహాన్నే కనబరచింది. ముఖ్యంగా కార్మికవర్గం, బీద ప్రజలు రక్షణ నిధులకు విరాళాలివ్వడంలో కనబరచిన త్యాగశీలతను ప్రధాన మంత్రి నెహ్రూ, రాష్ట్రముఖ్యమంత్రి కొనియాడారు ధనికులైన ఉన్నతవర్గాలవారి తమ తాహతుకు తగిన విధంగా విరాళాలివ్వలేదని కూడా వారు విమర్శించారు.

దేశరక్షణ ఖర్చులు పెరగడం వల్ల యీ సంవత్సర బడ్జెటులో పన్నులుకూడా ఎక్కువయ్యాయి కాని ఈ కొత్తపన్నులు ప్రజలు తాహతుకు తగినట్లుగా వున్నవా లేక పడుంవిరిగే విధంగా వున్నవా అనే విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించవలసి వుంటుంది వేలు, లక్షలు ఆదాయ మొచ్చే భాగ్యవంతులపై పన్ను లెక్కువయితే మనం విచారించం, అదనపు భారం మోయవలసిందేనని నిక్కచ్చిగా చెబుతాం. కాని కుటుంబ నిర్వహణకే చాలీ చాలని ఆదాయమున్న వారిపై భారం ఎక్కువ వేస్తే విశేషంగా విమర్శించక తప్పదు.

దిగుమతి సుంకాలూ, ఎక్సైజు పన్నులు, అమ్మకపు పన్నులను ఈ సంవత్సరం ప్రభుత్వం పెంచబోతూంది. బడ్జెటు సూచనలు చర్చలో వుండగానే జీవితావసర వస్తువుల ధరలు పెరిగాయి. అంతా పెరిగే అవకాశాలున్నాయి జీవన వ్యయం పెరిగి, స్వల్పాదాయాలున్న మధ్యతరగతివారు, శ్రామికులు వానాఅవస్థలు పడతారనడంలో ఎలాంటి సందేహంలేదు.

అదనపు పన్నులేగాక, కేంద్ర ఆర్థికమంత్రి నిర్బంధ పొదుపు పథకం ప్రజలపై రుద్దబోతున్నారు. డబ్బు విల్వవున్నవారినుంచి ప్రభుత్వం బలవంతంగా అప్పు పుచ్చుకుంటే ఫర్వాలేదు. కాని తమ ఆదాయం కుటుంబ పోషణకే చాలని వారిని తప్పనిసరిగా పొదుపు చేయాలని నిర్బంధించడం ఎవిధంగానూ సమర్థనీయంకాదు "గొరుచుట్టుపై రోకటిపోటు" చందంగా తయారవుతుంది

ఉదాహరణకు సంవత్సరానికి రు 1500 ఆదాయం, అనగా నెలకు 125 రూపాయలు అంతకు మించి జీతమొచ్చే వారంతా నూటికి 3 వంతున ఈ పథకం క్రింద ప్రభుత్వానికి చెల్లించాలి అనలు ప్రస్తుతమున్న ధరలలో కుటుంబపోషణకైనా జీతం సరిపోతుందా? అనే ప్రశ్న యిలాంటి వారిని ఎదుర్కొంటూంది ఈ జీతంలోనుంచే ప్రతినెలా ప్రావిడెంటుఫండు ఎలాగూ మినహాయించుకుంటారు. వృత్తిపన్ను వుంటుంది. అదీగాక నూటికి 3 వంతులు పొదుపు పథకంక్రింద ప్రభుత్వానికి చెల్లించాలంటే వారి జీవితం దుర్భరమవుతుంది.

వృత్తిపన్ను చెల్లించేవారంతా దానితో సమానమైన మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లించాలని ఈ పథకం నిర్దేశించుతోంది స్వల్పాదాయ మొచ్చే వారందరికీ యిది మోయలేని బరువవుతుంది

అలాగే పాలు సరి 15 వేల రూపాయల వర్తకం చేసే ప్రతి దుకాణదారు నిర్బంధ పొదుపు పథకం ప్రకారం సంవత్సరానికి 50 రూ. ప్రభుత్వానికి చెల్లించాలి పట్టణాల్లో యిళ్ళున్నవారంతా తమకు అద్దెలద్వారా వచ్చే ఆదాయంలోనుంచి నూటికి మూడువంతులు ప్రభుత్వానికి చెల్లించాలి పర్వసాధారణంగా దుకాణదారు తాను అమ్మే సరకుల ధర పెంచికొనుగోలుదార్లపైకి భారాన్ని నెట్టేందుకు ప్రయత్నించుతాడు అలాగే ఇళ్ళు అద్దెకిచ్చేవారు అద్దెలు పెంచడానికి ప్రయత్నించుతారు తద్వారా సాధారణ ప్రజల జీవన వ్యయం మరింత పెరుగుతుంది

ఇంక రైతులవిషయం చూదాం. మన రాష్ట్రంలో కొత్తభూమిశిస్తు చట్టంద్వారా ప్రభుత్వం- రైతులు చెల్లించే మొత్తం శిస్తును నూటికి 50 వంతులనుంది 75 వంతుల దాకా పెంచింది. ఈ సంవత్సరం పంటలు దెబ్బతిన్నందున అవి చెల్లించడమేఅసాధ్యంగా కన్పించుతోంది. ఇపుడు నిర్బంధ పొదుపు పథకంక్రింద మరింత భారం రైతులపై పడబోతూంది 1959 60 సంవత్సరంలో వున్న రేటుప్రకారం చెల్లించవలసిన శిస్తు మొత్తంలో నూటికి 50 వంతుల సొమ్మును అప్పుగా బలవంతాన ప్రభుత్వం వసూలుచేయబోతూంది.

పెద్ద ఆదాయాలు వచ్చి మిగుల్చుకోగలబడాభాస్వాములు, వారివద్దవున్న విల్వలన్ని ప్రభుత్వానికే అప్పుగా యివ్వమని బలవంతపెడితే అర్థంచేసుకోవచ్చు. అధికవడ్డీలతో బీదలనుపీడించేఅవకాశం పోతుందని సంతృప్తి పడవచ్చు

అలాకాదే! రైతులలో నూటికి 80 మందికి తమ కుటుంబ పోషణకే వారి ఆదాయం చాలదుగదా? ఎక్కడనుంచి తెచ్చి ఈ పథకానికి డబ్బు చెల్లించుతాడు? వెన్నుపంగే బరువు నెత్తిపై వుంచితే ఎవరైనా మోయగలరా?

ప్రభుత్వాధినేతలు కొత్త బడ్జెటులో నిర్బంధ పొదుపు పథకాన్ని ప్రవేశపెట్టినపుడు సాధ్యాసాధ్యాలను ఆలోచించారా? అని సందేహం కలుగుతోంది దేశరక్షణ పేరుతో మోయలేని బరువును బీద మధ్యతరగతులపై విధించడం అన్యాయం. ఈ పథకం ప్రజలలో ఉత్సాహం రేకెత్తించదు పైగా విప్పృహ వాతావరణాన్ని మాత్రమే కలిగించుతుంది

బ్యాంకులనుజాతీయంచేయడం, ప్రయివేటు పడి వ్యాపారాన్ని నిషేధించడం ద్వారా ప్రభుత్వం దేశరక్షణ కవసరమైన ఆర్థిక వనరులన్నిటిని హస్తగతం చేసుకోవాలి అంతేకాని 'పెచ్చుకపై బ్రహ్మాస్త్ర' మన్నట్లుగా కుటుంబ పోషణకే చాలని ఆదాయమున్న వారిని పొదుపుముడుపు చెలించాలని నిర్బంధపెట్టడం తగదు పునరాలోచించి బీదలపైన మధ్య తరగతి ప్రజలపైన అధికభారం పడకుండా జాగ్రత్తవహించాలి

32 పరిశ్రమల్లో అత్యవసర వత్తుత్తి కమిటీల ఏర్పాటు

కార్మిక మంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 19

పరిశ్రమలలో వుత్పత్తిని అధికం చేసేటందుకు, ఉత్పత్తి ఖర్చులను పొదుపు చేసి, దుబారాను అరికట్టేందుకు కార్మికుల - యజమానుల ప్రతినిధులతో మొత్తం 32 పారిశ్రామిక సంస్థలలోనూ, రాష్ట్రస్థాయిలోనూ అత్యవసర వుత్పత్తి పాదక కమిటీలను యేర్పాటు చేశామని, యీ రోజు శాసనసభలో కార్మికమంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి ప్రకటించారు.

ఈ కమిటీలలో, ఆ యా పరిశ్రమల్లో వచ్చే చిన్న చిన్న వివాదాలను, కార్మికులు యిబ్బందులను పరిష్కరిస్తుందని ఆయన వివరించారు. మరి 26 పరిశ్రమల్లో యిలాంటి కమిటీలు యేర్పాటు అవుతున్నవన్నారు.

రాష్ట్రంలోని 44 పారిశ్రామిక సంస్థలలో వివిధ శుద్ధాల పరపతి సహకార సంఘాలు స్థాపించాలని నిర్ణయించామన్నారు.

వ్యవసాయ లక్ష్యాల సాధనలో వైఫల్యం

లోక్‌సభచర్చలో అన్నిపార్టీల సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 20

మూడవ ప్రణాళికా కాలంలో సైతం వ్యవసాయోత్పత్తి లక్ష్యాలు సాధించటంలో విఫలమవడంవల్ల ఉత్తరరంగం ఎదుర్కొంటున్న సంక్షోభంనుండి బయటపడటానికి ప్రభుత్వం కార్యాచరణలేని ఊహాజనిత ప్రణాళికలతో సరిపుచ్చు కొంటున్నందుకు లోక్‌సభలో నేడు కాంగ్రెస్ సభ్యులతోసహా, అన్నిపార్టీలవారు, తమ అసంతృప్తి వెల్లడించారు

లోక్‌సభ నేడు కేంద్ర వ్యవసాయ శాఖపద్దు డిమాండ్లపై చర్చ జరిపింది.

వ్యవసాయశాఖా స్టేట్ మంత్రి డా॥ రాంసుభాగ్ సింగ్, డిప్యూటీ వ్యవసాయ మంత్రి శ్రీ ఎ ఎమ్ థామస్ మధ్యలో కలుగజేసుకొని కొంతమంది సభ్యులు చేసిన విమర్శనకు సమాధానం చెప్పవలసి వచ్చింది.

కేంద్ర వ్యవసాయ, ఆహారశాఖ మంత్రి శ్రీ యస్ కె పాటిల్ చర్చకు సమాధానం ఇస్తారు.

కమ్యూనిస్టు పక్ష సభ్యుడు శ్రీ జయబహాదూర్ సింగ్ (యు పి) మాట్లాడుతూ, రేషనింగువల్ల క్రమించి ధాన్యం, తదితర వస్తువులు ఉత్పత్తిచేసే రైతులకు న్యాయమైన ధరలు లభించడం లేదని, సమన్వయలోపాలు అధిక లాభాలను గుంజుతున్నారని విమర్శించారు.

అందువల్ల పంట చేతికివచ్చేముందు వ్యవసాయ ఉత్పత్తి వస్తువులకు కనీస ధరలు నిర్ణయించి అని ఖచ్చితంగా అమలు జరిగేటట్లు చూడాలని కోరాయి.

శ్రీ భిఖూభాయి మిశ్రా (కాంగ్రెస్ - బీహార్) మాట్లాడుతూ, ఉత్తరబీహార్‌లో చెరకుపండించే రైతులకు గిట్టుబాటు అయ్యేవిధంగా చెరకుధరను పునఃపరిశీలించి పెంచాలని కోరాడు.

శ్రీ యస్. యస్. మోరే (కాంగ్రెస్ - మహారాష్ట్ర): లక్ష్యంకన్న తక్కువ ఉత్పత్తి అయి, పందదార పరిశ్రమలో అనతి కాలంలో సంక్షోభం ఏర్పడే ప్రమాదమున్నదని హెచ్చరించారు.

శ్రీ ఇందిర జుల్ హోత్రా (కాంగ్రెస్ - జమ్మూ) మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తి లక్ష్యాలను చేరటంలో ఎందుకు విఫలమవుతున్నామో పరిశీలించేటందుకు ఒక పరిశీలనా కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.

శ్రీ యస్ పాల్ సింగ్ (స్వతంత్ర): మాట్లాడుతూ సహకార వ్యవసాయ క్షేత్రాలు, రైతులలో ఉన్న ఉత్సాహాన్ని శాస్త్రీయపరిజ్ఞానం పెంచివేస్తున్నదని అన్నారు.

శ్రీమతి యశోదారెడ్డి (కాంగ్రెస్ - ఆంధ్ర) మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో సైనికర్ ఇరిగేషన్ పథకాలు కొనసాగించడానికి ప్లానింగ్ కమిషన్ అనుమతించటంలేదని విమర్శించారు.

శ్రీమతి సంగం లక్ష్మీ బాయి (కాంగ్రెస్ - ఆంధ్ర): మాట్లాడుతూ ఆహారోత్పత్తికి ప్రత్యేక కృషి అవసరమన్నారు.

శ్రీ కాశీరాం గుప్తా (ఇండి-యు పి) మాట్లాడుతూ నిల్వవుండి పాడైపోయిన నిధికి ఆహారధాన్యాలు మార్కెట్లులో అమ్ముటంవల్ల ప్రభుత్వానికి భంగం కలుగుతున్నదన్నారు.

శ్రీ యుస్లేరర్ సింగ్ (ఇండి-పంజాబు) మాటాడుతూ వివిధ పేర్లతో అనేక సంస్థలు స్థాపించటంవల్ల వ్యవసాయదార్లకు ఒరిగిందేమీ లేదన్నారు.

రాంసుభాగ్ సింగ్ సమాధానం చెబుతూ జీవిత భీమా కార్పొరేషన్, తదితర సంస్థల ద్వారా వ్యవసాయరంగానికి కావలసిన పెట్టుబడిని సమకూర్చుతామని అన్నారు.

డిప్యూటీ మంత్రి థామస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పందదార ధరన్యాయ సమ్మతమయినదేనని అన్నారు. పందదార కొరతవల్ల సంక్షోభం ఏర్పడిన మాట వాస్తవం కాదని, ప్రభుత్వంవద్ద అపారమైన నిల్వలు ఉండటంవల్ల ఎటువంటి పరిస్థితులలోనైనా జయప్రదంగా ఎదుర్కొనగలమని అన్నారు.

సోవియట్ - చైనా విభేదాలగురించి ఒకవిలేకరి ప్రశ్నించగా ఆయన తమ దేశస్థులకు యితరుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం కల్గించుకోవడం యిష్టంలేదన్నారు.

మరో ప్రశ్నకు సమాధానంగా విప్లవాల సమయంలో చేయడంగురించి రష్యాకు ఆసక్తి లేదన్నారు. కమ్యూనిస్టేతర దేశాలన్నీ తమ ఆంతరంగిక వనరులను అభివృద్ధి చేసుకొని, సోషలిస్టు వ్యవస్థ స్థాపించుకోవాలని మాత్రమే తాము కాంక్షిస్తామన్నారు.

విశ్వ ఆరబ్ రిపబ్లిక్‌లో కమ్యూనిస్టులను నిర్బంధాలకు గురిచేస్తున్నా, అక్కడ ఆనవాళ్ళకు సోవియట్ సహాయం చేస్తుండడాన్ని గురించి ఒకరడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ బయుకోవ్ సోవియట్ యూనియన్ ఇతర దేశాలకు ఆర్థిక సాంకేతిక సహాయాల నిచ్చే విషయంలో సిద్ధాంతసంబంధమైనవరుతులను విధించాలనుకోవడం లేదన్నారు.

శ్రీ బయుకోవ్ రేపు మద్రాసు తిరిగి వెళ్తాయి.

కార్మిక శాసనాలనుసక్రమంగా అమలుజరపని ప్రభుత్వ వైఖరి

కార్మిక పద్దుపై ప్రసంగిస్తూ శ్రీ కనపర్తి నాగయ్య తీవ్ర ఖండన

హైదరాబాద్, మార్చి 21

జాతీయ అత్యవసర పరిస్థితిలో కార్మికులు తమకున్న శతాధిక సమస్యలను ప్రక్కకునెట్టి, పమ్మెలకు స్వస్తిచెప్పి దేశశ్రేయస్సుకోసం కృషిచేయగా, యజమానులు పారిశ్రామిక శాంతి తీర్మానాన్ని తమ స్వప్రయోజనాలు సాధించుకోడానికి వినియోగించుకొన్నారని, అనేక కార్మిక శాసనాలు సక్రమంగా అమలు జరపబడలేదని, కార్మిక సమస్యలపై నియమించబడ్డ అనేక కమిటీలు సక్రమంగా పనిచేయలేదని విన్న ప్రదేశ్ శాసనసభలో కమ్యూనిస్టు ప్రజాతంత్ర సంఘటన సభ్యుడు శ్రీ కనపర్తి నాగయ్య విమర్శించారు

కార్మిక, రోడ్డురవాణా శాఖలపద్దుపై ప్రతిపక్షం తరపున చర్చ ప్రారంభిస్తూ ఆయన ఈ విధంగా వివరించారు.

పారిశ్రామిక శాంతి తీర్మానం విషయం ప్రస్తావించి, ప్రాగాటూల్స్ ఫ్యాక్టరీ, బోధన్ పందదార ఫ్యాక్టరీ, సింగరేణి బొగ్గుగనుల కార్మికుల జాతీయ రక్షణ నిధికి లక్షలకొలది రూపాయలు విరాళమిచ్చారని, ప్రత్యేకించి సింగరేణి కార్మికులు ఆదివారం కూడా పనిచేసి రు 7½ లక్షలిచ్చారని ఆయన కార్మికుల త్యాగనిరతిని ప్రశంసించారు. ఈ పరిస్థితిలో చెలంపల్లి బొగ్గుగనులలో సలుగురు కార్మికులు రక్షణ కృషికి తోడ్పడలేదని మీపై అరెస్టు చేయటం విచారకరమన్నారు.

అలాగే గానుదారు సూపర్వైజర్స్ పోస్టుకింద పెరిగో, అత్యవసర పరిస్థితిలో ఏడుగురు కార్మికులను ఎనులుకుండి తొలగించివేశారని, మరో తొమ్మిదిమందిని సస్పెండు చేశారని, బందరు ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీలో కార్మికులు అదనపు పనిచేయడానికి ముందుకు రాగా, కంపెనీ యజమానులు నిరాకరించారని ఆయన అన్నారు.

కార్మికులకు అదనపు భారం పనిచేసిన పనికి లెక్కింపు వేతనా విల్వవలసి వుండగా యజమానులు ఒక వేతనం మాత్రమే యిచ్చి, మిగతా మొత్తాన్ని అటు ప్రభుత్వానికికూడా ముట్టజెప్పలేదని, అలాంటి పరిస్థితిని ప్రభుత్వం ఎలా సహించి మిన్నకున్నదని ఆయన ప్రశ్నించారు.

మాచ్‌ఖండ్‌లో అత్యవసర పరిస్థితి మీపై యజమానులు కార్మికుల కివ్వవలసిన ప్రత్యేక ప్రాథమిక అలవెన్సు ఇవ్వక ఆపుచేయగా, కార్మికులు జీతాలు తీసుకోడానికి నిరాకరించేస్థితిని ఈ అలవెన్సు చెల్లించారన్నారు

ఈ విధంగా యజమానులు పారిశ్రామిక శాంతితీర్మానాన్ని ఉల్లంఘించి కార్మికులలో అశాంతి రేకెత్తించారని, అయినా ప్రభుత్వం ఈ విషయాలను ఏమాత్రమైనా పట్టించుకోకపోవటం దురదృష్టకరమన్నారు.

శాసనాల అమలులో వైఫల్యం

పీస్‌రేటు శ్రీ నాగయ్య కార్మిక శాసనాలు అమలు పరచడంలో ప్రభుత్వయంత్రాంగం పనిచేస్తున్నతీరును అతి నిశితంగా విమర్శిస్తూ, గుంటూరు బీడీ ఫ్యాక్టరీ, బందరు ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీలలో తొలగించబడ్డ కార్మికులకు వేతనాలు చెల్లిస్తూ తిరిగి పనుల్లోకి తీసుకోవాలని లేబర్ కోర్టు లిచ్చిన తీర్పులను ఎలా అమలు జరపబడతాయో వివరించారు. ఈసమస్యలపైప్రభుత్వానికి పంపుకొన్న విజ్ఞప్తులన్నీ నిష్ప్రయోజనమయ్యాయన్నారు.

మూడర్ల పీస్‌రేటు ఫ్యాక్టరీ యజమానులు వేజ్ బోర్డు నిర్ణయాలను అమలు జరపకుండా తిప్పివేయగలుగుతున్నారని, ఉయ్యూరు పందదార ఫ్యాక్టరీలో 42 మంది కార్మికులు వేజ్ బోర్డు నిర్ణయాలు ప్రకటించి బడ్డమాటను నిలుపుకోలేక కార్మికులుగా పర్గీకరించబడ్డారని ఆయన పేర్కొన్నారు.

ఈ అన్ని సంఘర్షణలలోను ఆ యా కార్మిక సంఘాలు, ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపుకొన్నా, ప్రభుత్వం తన కింది యంత్రాంగాన్ని కదలించలేదని శ్రీ నాగయ్య విమర్శించారు.

అనంతరం శ్రీ నాగయ్య కార్మిక సంఘాలను గుర్తించి నిరాకరించే ప్రభుత్వ విధానాన్ని సోదాహరణంగా విమర్శించారు.

కార్మిక శాఖ అధికారాన్ని ఇతర ప్రభుత్వశాఖలు తమవిగా గుర్తించటం లేదని, అందువల్ల ఈ లోపాన్ని సవరించడంకోసం యంత్రాంగం యేర్పాటు కావాలని ఆయన సూచించారు.

శ్రీ కె అప్పారావు (కాంగ్రెసు) ప్రసంగిస్తూ, లారీలపై జరిగే ప్రమాదాలను అరికట్టలేకపోతున్నందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు ఆర్. టి సి బస్సులు నడుపుకూడా ఆయన అనిశితంగా విమర్శించారు.

శ్రీ కంకర సత్యనారాయణ (కా. ప్ర సం), మాట్లాడుతూ, వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల చట్టాన్ని అమలు జరపనందుకు, ఆంధ్ర, తెలంగాణా పాలు, తదితర సంస్థల చట్టాలను సమన్వయం చేయనందుకు విచారం వెలిబుచ్చారు.

ప్రభుత్వం అమలుజరుపుతున్న బస్సుల జాతీయకరణ విధానం, అనుభవాలు కారణంగా మేలుకంటే కీడుకలుగుతూన్నాయి. కష్టాలు పడ్డారు

సోవియట్ కాన్సుల్ జనరల్ హైద్రాబాద్ సందర్శన

హైదరాబాద్, మార్చి 20

రాష్ట్ర శాసనసభా స్పీకర్ శ్రీ బి వి సుబ్బారెడ్డి, నేడిక్కడ మద్రాసులోని సోవియట్ కాన్సుల్ జనరల్ ఇవానోవ్, యస్. బయుకోవ్‌కు విందుచేశారు ఈ విందుకు శాసనసభలోని వివిధపక్షాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు పరస్పరం తమ దేశాలలోని అనుభవాలను వివరించుకున్నారు

సోవియట్ కాన్సుల్ జనరల్ గత ఆదివారంనుండి మన రాజధాని నగరంలోనే వున్నారు. ఆయన రాష్ట్ర గవర్నర్‌ను, ముఖ్యమంత్రిని, ఆర్థిక మంత్రులను, మరికొందరు ప్రముఖులను కలుసుకున్నారు. మిశ్రమ మండుల ఫ్యాక్టరీ ప్రాజెక్టు నిర్వాహకులు శ్రీ శ్రీనివాస్‌తోనూ ఆయన సంభాషించారు.

రాష్ట్రంలో తమ దేశసహాయంతో ఏర్పాటవుతున్న మండుల పరిశ్రమను ప్రస్తావించి, యీ పరిశ్రమ ఒక్క రాష్ట్రానికేగాకుండా మొత్తం దేశానికే యింతో ప్రాముఖ్యత గల్గినదిగా వుంటుందని ఆయన పత్రికలవారితో వివరించారు.

నల్లగొండ జిల్లా కమ్యూనిస్ట్ కార్యకర్తల శిక్షణ శిబిరం

హైదరాబాద్, మార్చి 20

నల్లగొండ జిల్లాలోని మునుగోడు, చౌటుప్పల బాకుల కమ్యూనిస్టు కార్యకర్తలకు రాజకీయ పాఠశాల నొకదాన్ని నారాయణపురం గ్రామంలో ఈ నెల 17,18 తేదీలలో ఏర్పాటు చేశారు.

ఈ పాఠశాలలో పార్లమెంటు సభ్యులు శ్రీ రావి నారాయణరెడ్డి, శాసన సభ్యులు శ్రీ వేముపల్లి శ్రీకృష్ణ గారలు కార్యకర్తలకు జాతీయ అంతర్జాతీయ విషయాలు బోధించారు.

• పాఠశాలముగింపురోజున గ్రామంలో పెద్ద బహిరంగసభ జరిగింది, శ్రీ లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ రావి నారాయణరెడ్డిగారు యీ సభలో ప్రసంగిస్తూ, చైనావారు లంబో ప్రతిపాదనలను సంపూర్ణంగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నందువల్ల నే యిరువేళలమధ్య ప్రత్యక్షసంప్రదింపులు ప్రారంభం కావడానికి ఆటంకంగా వుండవన్నారు ఈ అనిశ్చిత పరిస్థితిని సామ్రాజ్యవాదులు, అభివృద్ధి నిరోధకులు తమ ప్రయోజనాలకు అనుగుణంగా వుపయోగించుకోగల్గుతున్నారని ఆయన అన్నారు.

నిర్బంధించబడిన కమ్యూనిస్టునాయకులందర్నీ తక్షణం విడుదల చేయాలనీ, కొందరు కమ్యూనిస్టు నాయకులు చైనా అనుకూలురనడం చాలా దుర్మార్గమని ఆయన ఖండించారు. చైనాదురాక్రమణ ఫలితంగాయేర్పడినఅత్యంత పరిస్థితిలో, పాలకపార్టీ తమ స్వప్రయోజనాలను సాధించుకోజూస్తున్నదని ఆయన విమర్శించారు. జాతీయ రక్షణ నిధికి ఒక్కొక్క సాంత్రీ యేపాటి విరాళమిచ్చాడో తెలియజేయాలని, ముగా రాజకీయాల్లోపడి యెందరు కాంగ్రెసువాదులు రక్షణనిధి సేకరణ కృషికి తూట్లు పొడిచారో వారు ఆత్మవిమర్శన చేసుకొని ప్రజలయందుకు రావాలని ఆయన కోరారు.

శ్రీ వేముపల్లి (శ్రీకృష్ణ కేంద్ర, రాష్ట్ర)ప్రభుత్వాల పన్నుల విధానాన్ని వివరించి, పేదల కడుపులు మాడ్చి పన్నులు రాబట్టి, ధనవంతులు బొజ్జలు నింపడం దేశభక్తియుక్తమైన విధానం కాదనని విమర్శించారు

డాక్టర్ రాజబహదూర్ గౌడ్ తమ ప్రసంగంలో ప్రపంచపరిస్థితులను వివరిస్తూ, సామ్రాజ్యవాదులిప్పటికీ కొందు ప్రపంచ యుద్ధాలను తెచ్చిపెట్టారనీ, యీ నాటికీ తిరిగి అదే ప్రయత్నం వారు సూనాలోలేదనీ, విశ్వవ్యాప్తంగా ప్రశాంతి శక్తులు, వారియీ దుష్టయత్నాలను నమ్ముచేయాలన్నారు.

బడ్జెట్లలో అంచనాలకంటె రాబడి ఎక్కువ

ఈ పద్ధతిలో బడ్జెట్టు తయారుచేయడం సరికాదని ఆడిట్ కమిటీ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 20

కేంద్రప్రభుత్వం వివిధ రాష్ట్రప్రభుత్వాలకు కొన్ని ప్రత్యేక అంపరాలకు ఇచ్చిన గ్రాంటు కేంద్రంవుద్దేశించినప్రత్యేక పనికి, ఉపయోగకమైనదీలేనిదీ, తెలుసుకోకడానికి, పొదుపుగాఖర్చు చేయబడిందీ, లేనిదీ పరిశీలించడానికివీలుగా ఒక పద్ధతిని సూచించవలసిందిగా పబ్లిక్ ఎక్కౌంట్సు కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

రెండు సంవత్సరాల క్రితం రూపొందించబడ్డ నిబంధనావళిపైన ఒక నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వం రాలేకపోయినందున కేంద్రంఇచ్చిన కోట్లాది ధనాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సరియైన పద్ధతిలో ఉపయోగించినదీ, లేనిదీ పరిశీలించ నీయకుండా రాష్ట్ర ప్రభుత్వాలు తప్పుకు పోవడానికి వీలుకల్గిస్తున్నదని తన 9 వ నివేదికను లోక్‌సభకు అందజేస్తూ ఆడిట్ కమిటీ తెలియజేసింది.

కొన్ని పరిపాలనా సంబంధమయిన ఇబ్బందులవల్ల, యింకా తదితర కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన ఇబ్బందులవల్ల కేంద్రం యిచ్చిన గ్రాంట్లు సరిగా వినియోగించబడింది, లేనిదీ కనుగొనడానికి తన కవకాశం లేకపోయిందని ఆడిటర్ జనరల్ తనకు తెలియజేసినట్లు ఆ కమిటీ పేర్కొన్నది. దీని యెడ కమిటీ తన అసంతృప్తిని వెల్లడించింది.

ప్రభుత్వం ప్రజలనుండి ఋణసేకరణకు సాధారణ బడ్జెట్టుతో పాటు ఆమోదం పొందటం గాకుండా ప్రత్యేకంగా కెనడా, బ్రిటన్, సీలన్, అమెరికా దేశాలనుండిగా ప్రభుత్వఋణ సేకరణవిధానం పైపార్లమెంటుప్రత్యేకంగాదర్పు జరిపి నట్లుండే, అందులో ఉన్న సాధక బాధకాలను అర్థంచేసుకొని పరిష్కరించుకోవడానికి వీలవుతుంది అని కమిటీ అభిప్రాయపడింది. గీనిని దృష్టిలోఉంచుకొని మన దేశ అవసరాలకు అనుగుణంగా కొన్ని ఖచ్చితమైన పార్లమెంటరీ విధానాలను రూపొందించుకోవచ్చు నని కమిటీ సూచించింది.

ఇలా ప్రజలవద్దనుండి ఋణరూపంలో వసూలయిన నిధుల వాడకానికి, అందువల్ల వచ్చిన ఫలితాలకు సంబంధించిన పూర్తి నివేదికను ఎక్కువ వివరాలతో పార్లమెంటు ముందుంచాలని ఆ కమిటీ సూచించింది.

వసూలుకాగా బకాయిలు పడ్డ పన్నులను, పన్నుల ఎగవేతను అరికట్టడానికి కేంద్ర రెవిన్యూబోర్డు మరింత శ్రద్ధ వహించాలని సూచించింది.

సకాలానికి నోటీసులుపంపకపోవటం వల్ల రాబడి పన్ను బకాయిలు పడటానికి ఒక కారణమని ఆ కమిటీ వివరించింది. 1961 మార్చి 31 నాటికి 258 49 కోట్ల వరకు పన్ను బకాయిలు ఉన్నట్లు ఆ కమిటీ వెల్లడించింది.

బడ్జెట్ తయారు చేసేటప్పుడు సాధ్యమైనంతవరకు ఖచ్చిత ఆదాయ, వ్యయాన్ని లేబ్చిరావాలని పేర్కొన్నది. గత 3 సంవత్సరాల బడ్జెట్ ప్రతిపాదనలు, అమలు జరుగుతున్న తీరును పరిశీలించినట్లయితే ముందు తియారయిన అందజాలంటె హెచ్చు ఆదాయం వస్తున్నట్లు, ఖర్చు వివ్యయం చేస్తున్నట్లు కనుపడుతుందని ఆడిట్ కమిటీ విమర్శించింది. అందువల్ల పార్లమెంటులో లోటు బడ్జెట్ ప్రతిపాదించినా చివరకు రివిన్యూలో మిగులు తేలుచున్నది ఉదాహరణకు 1956-57 ఆర్థిక సంవత్సరానికి 93 26 కోట్లు రెవిన్యూలో మిగులు తేలిందని విమర్శించింది. ఇది తగదని తెలిపింది

దుక్కి ఇనుము కొరత; ఫౌండ్రీల మూసివేత

విజయవాడ, మార్చి 20

దుక్కి ఇనుము కొరతవలన విజయవాడలో 20 ఫౌండ్రీలు మూతబడ్డాయి, ఇందువలన రెండువందలమంది కార్మికులు వియోగులయ్యారనీ, మరో పది ఫౌండ్రీలు మూతబడేస్థితిలో ఉన్నాయనీ, లక్షలాది కార్మికుల సంఘ ప్రతినిధి శేషు తెలియజేశారు.

విజయవాడలో 50 ఫౌండ్రీలు ఉన్నాయనీ, మిగిలిన 20 ఫౌండ్రీలు మిగిలినవాటికంటే కొంచెం పెద్దవనీ, వాటికూడా సరఫరా సరిగాలేనందున కార్మికులను తగ్గించారనీ, కొందరు 15 రోజులు మాత్రం పనిచేస్తున్నాయనీ తెలియజేశారు పనిచేస్తున్న పరిశ్రమలు కూడా తమ ఉత్పత్తి శక్తిలో 25 శాతం మాత్రమే పనిచేయగలుగుతున్నాయన్నారు.

రాష్ట్రప్రభుత్వం వెంటనే కదలి, కేంద్రప్రభుత్వాన్ని కదలించి ముడిసరుకు వెంటనే సరఫరా అయ్యేటట్లు చూడవలసిందిగా కోరారు.

పంచవర్షప్రణాళికలోనుండి ఆంధ్ర ప్రదేశ్‌లోని ఫౌండ్రీలకు దుక్కి ఇనుము, కోకు సరఫరాకాక చాలా ఇబ్బంది పడుతున్నారనీ, రాష్ట్రంలోని లఘుపరిశ్రమలకు పది వేల టన్నుల దుక్కి ఇనుము అవసరముండగా, కేటాయించింది గాని, సరఫరా చేస్తున్నది గాని చెప్పుకోతగినంత లేదనీ, ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చినప్పటికీ, ఏమీ చర్య తీసుకోలేదని కూడా తెలియజేశారు.

మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు, తమ తమ రాష్ట్రాలలోని ఫౌండ్రీకులకు సరఫరాలు అయేటట్లు చూడవలసిందిగా కోరాయి.

పంచవర్షప్రణాళికలోనుండి ఆంధ్ర ప్రదేశ్‌లోని ఫౌండ్రీలకు దుక్కి ఇనుము, కోకు సరఫరాకాక చాలా ఇబ్బంది పడుతున్నారనీ, రాష్ట్రంలోని లఘుపరిశ్రమలకు పది వేల టన్నుల దుక్కి ఇనుము అవసరముండగా, కేటాయించింది గాని, సరఫరా చేస్తున్నది గాని చెప్పుకోతగినంత లేదనీ, ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చినప్పటికీ, ఏమీ చర్య తీసుకోలేదని కూడా తెలియజేశారు.

కామ్రేడ్ అర్జున్ సింగ్ గార్గజ్ నిర్యాణం

నాలుగు దశాబ్దాలుగా ప్రజాసేవచేసిన పంజాబు విప్లవకారుడు

పంజాబు వృద్ధ కమ్యూనిస్టు నాయకులైన కామ్రేడ్ అర్జున్‌సింగ్ గార్గజ్ మార్చి 10 న తేదీన నిర్యాణం చెందారని చెప్పడానికి విచారిస్తున్నాం.

జలియన్‌వాలా బాగ్ కాల్పులకు నిరసనగా, తొమ్మిదవ యేటనే స్కూలు విడిచి వెళ్ళిపోవడంతో కామ్రేడ్ అర్జున్‌సింగ్ రాజకీయ జీవితం ప్రారంభమైంది. గత నాలుగు దశాబ్దాలుగా పంజాబులో జరిగిన రాజకీయ పోరాటాలన్నిటిలోను కామ్రేడ్

వ్యవసాయరంగం

కృష్ణాజిల్లాలో ఎరువుల పంపకం నుండిప్రాథమికసంఘాలతొలగింపు

పంపిణీ వ్యవస్థలోని తికమకలవల్ల జరుగుతున్న యిబ్బందులు

రసాయనిక ఎరువుల పంపిణీ ప్రస్తుతం పంచాయితీ రాజ్ శాఖ అనగా జిల్లా పరిషత్తు, పంచాయితీ సమితుల స్థాయిలో సంఘం, పంచాయితీ సమితి 1 వ స్థాయిలో సంఘములతో 9-6-61 తేదీ గల నెం 1156 యు. జి. ఓ. ద్వారా) అప్పగించారు. అయితే, వాటి ప్రయత్నములు, సహకార సంస్థల ద్వారానే జరుగునట్లు ఆదేశింపబడినది. అందుచేత యీ పంపిణీ రెండు ప్రధాన విధానములుగా మనము పరిశీలింప తలంచుచున్నది.

(ఎ) ఈ పంచాయితీ రాజ్ స్థాయిలో సంఘములకు, జిల్లా సహకార మార్కెటింగు సంఘమువారికి మధ్యగలవారికు, బాధ్యతలు.

(బి) జిల్లా సహకార మార్కెటింగు సంఘము, ప్రాథమిక సహకార సంఘములు మధ్యగల హక్కు, బాధ్యతలు

ఎ. 9-6-61 నుండి అప్పటప్పటికి జారీ చేయబడిన జి. ఓ. లలో జిల్లా పరిషత్తు, పంచాయితీ సమితుల స్థాయిలో సంఘములు ఎలా ఎరువుల పంపిణీ చేయవలసినవి నిర్దేశింపబడినది. అందలి ముఖ్య సూత్రములు యివి:

(1) జిల్లా వ్యవసాయ కాళాధికారి నేలవారీ ప్రతిపాదనలలోపెను, సాగు విస్తీర్ణం రెండవలైన అంశములు ఆధారముగా తీసుకొని, ఆయా సమితులకు ఎరువుల నిష్పత్తిని నిర్ణయించుట జిల్లా పరిషత్తు నెం 2 స్థాయిలో సంఘం బాధ్యత (2) అలా నిర్ణయించిన నిష్పత్తులలో అప్పటప్పటికి జిల్లా మార్కెటింగుసంఘంవద్ద నున్న పరుకు నిల్వలనుబట్టి అప్పుడప్పుడు పంచుట, 2 వ స్థాయిసంఘం కార్యక్షేత్రమైన జిల్లాకెట్టు బాధ్యత. (3) జిల్లా కలెక్టరు అలా పంపిణీ చేసిన వివరములన్నియు నెం. 2 స్థాయి సంఘం తెలుసుకుంటుంది ఆమోదముతో పొందవలసియున్నది. ఆ స్థాయి సంఘం వారికి ఏకైక హెచ్చుతగ్గులను చేసినాక్కూడా అ హెచ్చు తగ్గులను ఆయా సమితులకు కాపీలు కోటాలనుండి పరిచేయుటకు కూడ అధికారం యివ్వబడినది. (4) ఆయా సమితులకు కలిగిన కోటాలను సమితి 1వ స్థాయి సంఘము ఆయా ప్రాథమిక సంఘములకు పైనచెప్పిన మార్గములప్రకారమే పంపకము చేయవలయును. (5) అలా పంచాయితీ సమితి స్థాయి సంఘము యిచ్చిన పంపిణీ జాబితాల ప్రకారమే జిల్లామార్కెటింగ్ సంఘము బట్వాడా చేయవలెను ప్రాథమిక సంఘములు రిటైలు డిపోలు పెట్టే సందర్భంలో కూడ కొన్ని మార్గములను ప్రభుత్వంవారు ఆదేశించినారు (6) గ్రామ పేరుకని పర్కిలకు ఒక రిటైలు సెంటరు అయినా వుండవలెను. (7) అప్పట వి. డి. ఓ. జారీ చేసిన కార్డులు ఆధారంగా పరుకు బట్వాడా చేయవలెను. (8) ఏ ప్రాథమిక సంఘమైనా (1) కోటాలలోగా అలాటు కాబడి పరుకు బట్వాడా తీసుకుపోనియెడల జిల్లా మార్కెటింగ్ సంఘము తమంత తామే స్వంతపర్చాలు చేసుకొని ఆ పరుకు ఏ ఏరియాకు ఉద్దేశింపబడినదో ఆ ఏరియా రైతులకు రిటైలుగా అమ్ముకొనవచ్చునని అధికారం యివ్వబడింది.

ఇంత విపులంగా ప్రభుత్వంవారు ఆదేశములు నిచ్చినను ఎలా, ఎక్కడ లోపములు జరుగుచున్నవి?

సమితుల మధ్య నిష్పత్తిలోపం

రైతాంగం ఏసంవత్సరమున కాసంవత్సరము పైరుల మార్పుచుండుటచే ఆయా పైరుల సాటుట పూర్తి అయిన కొంత కాలమునకుగాని సాగుబడి లెక్కలు తయారుకావు. గనుక ఎరువుల పంపిణీ చేయునాటికి సరియైన పైరువారీ, సమితివారీ లెక్కలు సరిగాలభ్యంకావు ఈవిషయం శ్రీయం టి. రాజాగారిమీటి వివారణకు వచ్చినప్పుడుకూడ చర్చకు వచ్చియున్నది. ఆ సంవత్సరం దాళవా సాగుచేసిన ఏరియాకు యూరియా కొరకు కారణం పట్టిపోట్లు ఎరువుల కొరకు యివ్వబడినవి అందుచేత అ ప్రాంతాలకు కలెక్టరుగా వున్న శ్రీ గంగోపాధ్యాయగారు జమాబందిలేదనే సరియైన లెక్కలు యివ్వజాలవనియూ, ఎప్పుడైనా ఎరువుల పంపిణీకి ఆయా గ్రామాలలో గత సంవత్సరం జమాబంది పిమ్మట తేలిన సాగుబడి లెక్కల ప్రకారం తేలిన పైరువారీ విస్తీర్ణములను యీ సంవత్సరం పంపిణీకి, యీ సంవత్సరం సాగుబడి లెక్కలు వచ్చే సంవత్సరం ఎరువుల పంపిణీకి ఆధారంగా తీసుకొనవలసినదే తప్ప మరొక మార్గం లేదు చెప్పినారు. ముఖ్యంగా పొగాకుపైరు లెక్కలను పెంట్రలు ఎత్తుకు కలెక్టరు వద్ద తెప్పించుటకుకూడ కొంత ప్రయత్నం జరిగినప్పటికి వారివద్దనుండి సహకారం లభ్యం కాలేదని తెలుస్తున్నది

ఆయా నిష్పత్తులలో ఆయా సమితులకు జిల్లా కలెక్టరు ఎరువుల పంపిణీ ప్రస్తుతం "ఇన్ని టన్నుల అమ్మోనియం సల్ఫేటుకు సమానమగు ఎరువులు" అని కోటా తత్త్వములు యిచ్చుచున్నారు. ఈ సందర్భంలో జిల్లా పరిషత్ కు ఖచ్చితమైన క్రొత్తచుగుటచే యిలా జరుగుచున్నది. పూర్వం సహకార సంస్థలక్రింద పంపిణీ యున్నప్పుడు ఏ ఎరువుకు ఆ ఎరువు అప్పటప్పటికి వున్న నిల్వలనుబట్టి పంపిణీ చేయుచుండెడివారం. ఆ పంపిణీ కమిటీలలో జిల్లా వ్యవసాయ కాళాధికారికూడా సభ్యులుగా ఉండెడివారు ఈ సందర్భములో సప్లయిలోవున్న ఎరువులను గురించి కొంత తెలుసుకొనవలసియున్నది.

(1) అమ్మోనియంసల్ఫేటు, ఇందులో తిరిగి (ఎ) సింధ్రీ రెండవలైన స్వదేశి పరుకు, (బి) దిగుమతి చేయబడిన ఇటలీ, రష్యా రెండవలైన విదేశి పరుకు, (2) యూరియా, (3) కాల్షియం అమ్మోనియం నైట్రేటు (సి. ఏ. ఎన్.) (4) అమ్మోనియం సల్ఫేటునైట్రేటు వానిలో సి. ఏ. ఎన్. యీ ప్రాంతములో బాగా వాడుకలోకి రాని కారణమున దాని విడుదలను ప్రోత్సహించుటకు ప్రభుత్వమువారు కాస్తుకు కొలపల యివ్వబడునని ఉత్తర్వు లిచ్చినారు. అటులనే యూరియా, ఎ ఎన్.ఎన్. కూడపప్లయి బాగా యుండుటచే యింటేల వాడుకలు కొలపల అమ్మకమవుతుని ఆశీకరుల్చి జరుగుచున్నవి.

ఈ సందర్భములో 'కాస్తుల కొలపల' అనుపద నిర్వచనంలో జిల్లా పరిషత్తు, జిల్లా మార్కెటింగ్ సంఘము వారికి భేదంఏర్పడి ప్రభుత్వమువారి నిర్ణయమగు కొరకు వారికి యివ్వబడినది. కాస్తుకొలపల అనుపద నిర్వచనంలో పంపిణీనిపంచాయితీ రాజ్ నుండిఎత్తివేసినట్లుభావించి యుండవలదనే ప్రమాదములు గమనించవలసి యున్నది. అప్పుడు జిల్లా మార్కెటింగ్ సంఘము వారు పరుకు ఆయా సమితి ఏరియాలకు తీసుకుపోకుండానే అమ్మివేసుటవల్ల, అట్లు చేయుటవలన వ్యవసాయ దారులకు రసాయనిక ఎరువుల లభ్యపడక పోవడము సంభవము. సహకార సంఘములకు యివ్వబడిన టన్నుల 18 రు. 30/లకు నుండి రు. 45/లకు పరకుగల మార్జినులో హెచ్చుభాగము లాభముగా మిగుల్చుకొనవలయు. (ఈ మార్జినులను గురించి విపులీకరణ యీ దిగువ జిల్లాసంఘము, ప్రాథమిక సంఘముల సంబంధ బాంధవ్యముల క్రింద చర్చింపబడినది. కాని యిక్కడ హెచ్చుగా చెప్పుటకు లేదు.) ఈ మార్జినులో రైలుస్టేషను నుండి గ్రామ గోడౌనుకుండు స్థాపితమైన రిటైలుడిపోవరకు అయ్యే ఎగుమతి, దిగుమతి గోడౌను అద్దె, లారీ రవాణా చార్జీలు, వడ్డీలు, లాభములు మొదలైనవన్నియు యిమిడియున్నవి. కాన అట్లు కాస్తుల కొలపల అమ్ముకొని జిల్లాకు జిల్లా మార్కెటింగు సంఘము వారికి ఇచ్చినపుడు, జిల్లా వ్యవసాయశాఖాధికారి పలహా ప్రకారం నిర్ణయించబడుచున్న సమితివారీ నిష్పత్తులనుతిక్రమించకుండా ఆయా సమితి ఏరియాలకు చేర్చించి అమ్ముకొనేగ్రత్తలు, నిబంధనలు ఏర్పరచుట అవసరం లేనియెడల మూలమూల రైతులకు అందుకు జిల్లా మార్కెటింగు సంఘమువారు కేంద్ర స్థానమునకువచ్చి పట్టుటకు వెళ్ళవలసి వస్తుంది.

ఇంత ఇప్పటికి తక్కువ పప్లయిలో వున్నట్టిన్నీ, చాలా విదేశి మాంగం వచ్చించిందిగనుక తగ్గుతి చేయబడుచున్న అమ్మోనియం సల్ఫేటువున్నది ఇందులో స్వదేశి, విదేశి అని రెండు రకములు. స్వదేశి సహకారం అందుచేతనూ - ముఖ్యముగా సింధ్రీ పరుకుకు మన ప్రాంతాలలో చాలా అభిమానం గలదు దానికి కారణములు కూడ లేకపోలేదు సంచి చాలా మంచిది ఓడలలో ప్రయాణము వెంట కేపోయిటచే బొక్కలు పడవు పరుకు తడుపు వుండదు పలుకు లు పెద్దవిగా యుండుటచే చల్లుటలో సౌలభ్యము మరిన్ని ఆకులమీద అంటుకొనకుండా దొర్లి నేలమీదకు కాళ్ళి పోవుట

ఇలా అనేక కారణములచే రైతులకు ఇది కొన్ని పైరులకు ఎక్కువ అనుకూలమగును అలాగే కొరకు రైతులకు యూరియా అనుకూలమగును. అన్నిటికిని కనుక అట్టి రిపోర్టులు తప్పక పంపటింగ్ సంఘము వారిని కోరి ప్రశ్నలేవేయు. ఆ బాధ్యత జిల్లా పరిషత్ స్థాయి సంఘంవారిదే. కాని యిక ముందు పంపిణీ ఆ విధంగా జరుగరాదని తీర్మానించి యున్నారు.

8. అయితే, పంపిణీ చేయుదెంతోటే బాధ్యత తీరిపోయిందనుకుంటే యీ విధానం సక్రమం కాదు కేవలం. అప్పటిమొంటు అర్థరులు కాలితరమీద మాత్రం ఉండిపోతవి. అప్పటి మొంటు ప్రకారం పరుకు ఆయా ఏరియాలకు పోయినదా, లేదా అని సరిచూడడంలోనే ఈ విధానం యొక్క ఆయా పనితనము వున్నది తీరి పంపకంలో ఎక్కడకు పోయినది? ఎవరు ఎంత అధికారయున్నది. (1) జిల్లా పరిషత్తు, (2) పంచాయితీ సమితులు, (3) ఎరువుల కంట్రోలు అర్థరుక్రింద అధికారము పనియుండగల వ్యవసాయశాఖాధికారులు, (4) సహకార శాఖాధ్యక్షులు ఈ సందర్భంలో అజమాయిషీ అధికారము కల్గియున్నారు కాని ఈ విధానము యిప్పుడు, వారు బాధ్యతను నిర్వహించేదానికి ప్రయత్నిస్తే పనిచేయలేదని చెప్పుకలవిపడ్చినందుకు విచారించుచున్నాము. లోగడ జిల్లా సంఘము తరపునుండ తనిఖీ పిబ్బంది సంఘములకు తనిఖీ చేసి తప్పకు బిల్లులను పట్టుకుని ఆయా ప్రాంతీయ సంఘములను మందలించిన సందర్భములున్నవి. ఇప్పుడు కొన్ని సహకార సంఘములు అన్యక్రమే తమ సంఘములకు గాని తమ గ్రామమునకు గాని చేరలేదని రిపోర్టు చేసినట్లు కూడా తెలియుచున్నది ఇట్టివిషయములో జేరముగా విచారణ జరిపించి తగు చర్య తీసుకుంటే తప్ప సహకార శాఖోద్యోగుల తనిఖీ అజమాయిషీ హాస్యాస్పదమగును. అటే ఎరువులకంటే లు ఆర్థరు క్రింద అధికారమున్నటువంటి వ్యవసాయశాఖాధికారులు తమ అధికారాన్ని సక్రమంగా వినియోగించని ఎడల నిష్ప్రయోజనమగును.

అయితే యిప్పుడు పంచాయితీరాజ్ వారికి తిరిగి అప్పగింపబడినది గనుక జిల్లా మార్కెటింగు సంఘమువారు యీ కార్యక్రమమును ఉదాసీనం చూపుచున్నట్లు కనపడుచున్నది. జిల్లా పరిషత్తువారు, సమితులలో ఆఫీసులు కనీసము ఆయా ఏరియాలకు సరుకు వారు స్వయముగా చేరినదీ, లేనిదీ తెలుసుకొనవలసిన బాధ్యత వున్నది అందుకొరకు జిల్లా మార్కెటింగు సంఘమువారు పరుకు బట్వాడా అయిన వెంటనే స్టేటు మెంటును పంపుమని లోగడనే కోరబడినది కాని అటు రిపోర్టులు యిచ్చుటకు పోస్టేజి ఎక్కువ అవుతుని కాదింపబడినది అది ఏమంత సమంజసముగా లేదు జిల్లా మార్కెటింగు సంఘమునుంచి లోగడ గ్రామ పంచాయితీ అధ్యక్షులకు కూడా పరుకు బట్వాడా రిపోర్టులు పంపబడు మంటే కేంద్రములో అమ్మివేసుకొన గూడదు

(సశేషం)

ఒక రైతు తన గోధుమ పైరుకు రెండో సారిగా రసాయనికపు పెరవును అల్లుతున్నారు.

అఖిలభారత చెరకుపోటీలో ఇద్దరు ఆంధ్ర రైతుల కృషి

ఉన్నవాడు రైతు జేశానికి కన్ను ముక్క ఏమిసాధించినా, ఏది సాధించదలచినా కొన్ని అది రైతుకాదారాకి సాధ్యం అవుతుందంటున్నాం. ముఖ్యంగా అధికాహారోత్పత్తి! దీన్ని సాధించగలిగితే దేశంలో దారిద్ర్యదేవత ఎలుకకు తలెత్తగలుగుతుంది! అందుకే రకరకాల పంటల పోటీని నిర్వహించి రైతులను ప్రోత్సాహపరుస్తోంది ప్రభుత్వం అలాంటి పోటీలో చెరకు పంటల పోటీకూడా ఒకటి!

ఇది దేశం మొత్తంమీద నిర్వహించబడుతోంది కేంద్ర ప్రభుత్వంవారు ఆయా స్టాయిలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల కర్హమైన రైతులకు డబ్బులూ పేరా అందజేయగా బహుమతులిస్తున్నది.

ఇలాంటి ఆశాంక్షగల ఒక కిడ్డరు ప్రోత్సాహంతోటి పోటీలను ఆయా ప్రాంతాలలో చూడగలిగాను.

1. బొబ్బిలి మహారాజాగారిది.

2. గన్నవరం జాన్ సి. యల్. రాయుడుగారిది

వీళ్ళిద్దరూ పోటీకారకు కోసం బత్తాయి 419 చెరకు రకాన్ని ఎన్నుకొన్నారు. ఇద్దరూ ఉత్సాహంగలవే కాని, ఆ 'తాపత్రయం' అనేది యిద్దరిలో వేర్వేరు దృక్పథాల్లో పనిచేసింది. రాజావారు యీపంటపై అదివరకే అనుభవం సంపాదించారు. కాని, రాయుడుగారు కొత్తగా ప్రారంభించారు.

సామాన్యంగా ఈ 419రకం 'బెంచి' (బోర్బు) ఎద్దతిని కాట బడుతుంది. పోటీకి వెళ్ళే ఎకరాన్ని ఎన్నుకొన్నారు. ఇద్దరూ పుత్సాహంగా తోటను పోషణ చేస్తున్నారు. లోగడ చెప్పినట్లు అంతకంటే రాజావారు అనుభవజ్ఞులు గనుక తన పాటు విషయమై అంతగా బాధపడలేదు. తన తరపున అతడు కలసినదిగా తిరిగి 27-2-63 న జిల్లా పరిషత్తు రెండవ స్థాయిలో సంఘ తీర్మానము కోరబడినది

అప్పటిమొంటు చేసిన 15 రోజుల లోగా ప్రాథమిక సంఘము సరుకు తీసుకోనివో జిల్లా సంఘమువారు ఆయా రైతులకు అమ్ము ఏర్పాట్లు చేసుకోవచ్చునని 27-9 62 న తేదీ జి. ఓ. లో వుండి యున్నది. ఈ సందర్భములో కొన్ని చిక్కులున్నవి. (1) ఆ సరుకు ఆ ఏరియాకు తరలించకుండా జిల్లా సంఘమువారు కేంద్రములోనే అమ్ముగల అవకాశమున్నది ఆ విధానము రైతులకు చాలా కష్టనష్టదాయకము (2) పంపిణీకి బాధ్యులైన పంచాయితీ సమితులకు ఏమి జరుగుచున్నది తెలియకుండాపోయే ప్రమాదంకూడా వున్నది తిన్నివారణ నిమిత్తం జిల్లా పరిషత్తు స్థాయిసంఘమువారు రెండు సూచనలు చేసి ఆ విధముగా జి ఓ మార్పించవలసినదిగా ప్రభుత్వము వారిని కోరియున్నారు. ప్రాథమిక సంఘములు పరుకును పట్టుకు వెళ్ళిన సందర్భములో సమితుకు తెలియచేసిన ఎడల వారు సమయమున్న సంఘము ద్వారా వేరే ఏర్పాట్లు చేసుకుంటుకు స్థానిముగా ఎక్కువ అవకాశముంది. అలా వారు చేసినపుడు జిల్లా సంఘమువారు అమ్ముకొనవచ్చును అయితే అప్పుడు కూడా వారు ఆ ప్రాంతంలో రిటైలు డిపోలు తెరచి అమ్మటమనే గాని కేంద్రములో అమ్మివేసుకొన గూడదు

(సశేషం)

శ్రీ ఈడ్పుగంటి బాలవీరరాఘవయ్య

[విజయవాడ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు]

యూరియా, ఎ ఎన్.ఎన్. కూడపప్లయి బాగా యుండుటచే యింటేల వాడుకలు కొలపల అమ్మకమవుతుని ఆశీకరుల్చి జరుగుచున్నవి.

ఈ సందర్భములో 'కాస్తుల కొలపల' అనుపద నిర్వచనంలో జిల్లా పరిషత్తు, జిల్లా మార్కెటింగ్ సంఘము వారికి భేదంఏర్పడి ప్రభుత్వమువారి నిర్ణయమగు కొరకు వారికి యివ్వబడినది. (4) ఆయా సమితులకు కలిగిన కోటాలను సమితి 1వ స్థాయి సంఘము ఆయా ప్రాథమిక సంఘములకు పైనచెప్పిన మార్గములప్రకారమే పంపకము చేయవలయును. (5) అలా పంచాయితీ సమితి స్థాయి సంఘము యిచ్చిన పంపిణీ జాబితాల ప్రకారమే జిల్లామార్కెటింగ్ సంఘము బట్వాడా చేయవలెను ప్రాథమిక సంఘములు రిటైలు డిపోలు పెట్టే సందర్భంలో కూడ కొన్ని మార్గములను ప్రభుత్వంవారు ఆదేశించినారు (6) గ్రామ పేరుకని పర్కిలకు ఒక రిటైలు సెంటరు అయినా వుండవలెను. (7) అప్పట వి. డి. ఓ. జారీ చేసిన కార్డులు ఆధారంగా పరుకు బట్వాడా చేయవలెను. (8) ఏ ప్రాథమిక సంఘమైనా (1) కోటాలలోగా అలాటు కాబడి పరుకు బట్వాడా తీసుకుపోనియెడల జిల్లా మార్కెటింగ్ సంఘము తమంత తామే స్వంతపర్చాలు చేసుకొని ఆ పరుకు ఏ ఏరియాకు ఉద్దేశింపబడినదో ఆ ఏరియా రైతులకు రిటైలుగా అమ్ముకొనవచ్చునని అధికారం యివ్వబడింది.

ఇంత విపులంగా ప్రభుత్వంవారు ఆదేశములు నిచ్చినను ఎలా, ఎక్కడ లోపములు జరుగుచున్నవి?

సమితుల మధ్య నిష్పత్తిలోపం

రైతాంగం ఏసంవత్సరమున కాసంవత్సరము పైరుల మార్పుచుండుటచే ఆయా పైరుల సాటుట పూర్తి అయిన కొంత కాలమునకుగాని సాగుబడి లెక్కలు తయారుకావు. గనుక ఎరువుల పంపిణీ చేయునాటికి సరియైన పైరువారీ, సమితివారీ లెక్కలు సరిగాలభ్యంకావు ఈవిషయం శ్రీయం టి. రాజాగారిమీటి వివారణకు వచ్చినప్పుడుకూడ చర్చకు వచ్చియున్నది. ఆ సంవత్సరం దాళవా సాగుచేసిన ఏరియాకు యూరియా కొరకు కారణం పట్టిపోట్లు ఎరువుల కొరకు యివ్వబడినవి అందుచేత అ ప్రాంతాలకు కలెక్టరుగా వున్న శ్రీ గంగోపాధ్యాయగారు జమాబందిలేదనే సరియైన లెక్కలు యివ్వజాలవనియూ, ఎప్పుడైనా ఎరువుల పంపిణీకి ఆయా గ్రామాలలో గత సంవత్సరం జమాబంది పిమ్మట తేలిన సాగుబడి లెక్కల ప్రకారం తేలిన పైరువారీ విస్తీర్ణములను యీ సంవత్సరం పంపిణీకి, యీ సంవత్సరం సాగుబడి లెక్కలు వచ్చే సంవత్సరం ఎరువుల పంపిణీకి ఆధారంగా తీసుకొనవలసినదే తప్ప మరొక మార్గం లేదు చెప్పినారు. ముఖ్యంగా పొగాకుపైరు లెక్కలను పెంట్రలు ఎత్తుకు కలెక్టరు వద్ద తెప్పించుటకుకూడ కొంత ప్రయత్నం జరిగినప్పటికి వారివద్దనుండి సహకారం లభ్యం కాలేదని తెలుస్తున్నది

ఆయా నిష్పత్తులలో ఆయా సమితులకు జిల్లా కలెక్టరు ఎరువుల పంపిణీ ప్రస్తుతం "ఇన్ని టన్నుల అమ్మోనియం సల్ఫేటుకు సమానమగు ఎరువులు" అని కోటా తత్త్వములు యిచ్చుచున్నారు. ఈ సందర్భంలో జిల్లా పరిషత్ కు ఖచ్చితమైన క్రొత్తచుగుటచే యిలా జరుగుచున్నది. పూర్వం సహకార సంస్థలక్రింద పంపిణీ యున్నప్పుడు ఏ ఎరువుకు ఆ ఎరువు అప్పటప్పటికి వున్న నిల్వలనుబట్టి పంపిణీ చేయుచుండెడివారం. ఆ పంపిణీ కమిటీలలో జిల్లా వ్యవసాయ కాళాధికారికూడా సభ్యులుగా ఉండెడివారు ఈ సందర్భములో సప్లయిలోవున్న ఎరువులను గురించి కొంత తెలుసుకొనవలసియున్నది.

(1) అమ్మోనియంసల్ఫేటు, ఇందులో తిరిగి (ఎ) సింధ్రీ రెండవలైన స్వదేశి పరుకు, (బి) దిగుమతి చేయబడిన ఇటలీ, రష్యా రెండవలైన విదేశి పరుకు, (2) యూరియా, (3) కాల్షియం అమ్మోనియం నైట్రేటు (సి. ఏ. ఎన్.) (4) అమ్మోనియం సల్ఫేటునైట్రేటు వానిలో సి. ఏ. ఎన్. యీ ప్రాంతములో బాగా వాడుకలోకి రాని కారణమున దాని విడుదలను ప్రోత్సహించుటకు ప్రభుత్వమువారు కాస్తుకు కొలపల యివ్వబడునని ఉత్తర్వు లిచ్చినారు. అటులనే యూరియా, ఎ ఎన్.ఎన్. కూడపప్లయి బాగా యుండుటచే యింటేల వాడుకలు కొలపల అమ్మకమవుతుని ఆశీకరుల్చి జరుగుచున్నవి.

ఈ సందర్భములో 'కాస్తుల కొలపల' అనుపద నిర్వచనంలో జిల్లా పరిషత్తు, జిల్లా మార్కెటింగ్ సంఘము వారికి భేదంఏర్పడి ప్రభుత్వమువారి నిర్ణయమగు కొరకు వారికి యివ్వబడినది. (4) ఆయా సమితులకు కలిగిన కోటాలను సమితి 1వ స్థాయి సంఘము ఆయా ప్రాథమిక సంఘములకు పైనచెప్పిన మార్గములప్రకారమే పంపకము చేయవలయును. (5) అలా పంచాయితీ సమితి స్థాయి సంఘము యిచ్చిన పంపిణీ జాబితాల ప్రకారమే జిల్లామార్కెటింగ్ సంఘము బట్వాడా చేయవలెను ప్రాథమిక సంఘములు రిటైలు డిపోలు పెట్టే సందర్భంలో కూడ కొన్ని మార్గములను ప్రభుత్వంవారు ఆదేశించినారు (6) గ్రామ పేరుకని పర్కిలకు ఒక రిటైలు సెంటరు అయినా వుండవలెను. (7) అప్పట వి. డి. ఓ. జారీ చేసిన కార్డులు ఆధారంగా పరుకు బట్వాడా చేయవలెను. (8) ఏ ప్రాథమిక సంఘమైనా (1) కోటాలలోగా అలాటు కాబడి పరుకు బట్వాడా తీసుకుపోనియెడల జిల్లా మార్కెటింగ్ సంఘము తమంత తామే స్వంతపర్చాలు చేసుకొని ఆ పరుకు ఏ ఏరియాకు ఉద్దేశింపబడినదో ఆ ఏరియా రైతులకు రిటైలుగా అమ్ముకొనవచ్చునని అధికారం యివ్వబడింది.

ఇంత విపులంగా ప్రభుత్వంవారు ఆదేశములు నిచ్చినను ఎలా, ఎక్కడ లోపములు జరుగుచున్నవి?

సమితుల మధ్య నిష్పత్తిలోపం

రైతాంగం ఏసంవత్సరమున కాసంవత్సరము పైరుల మార్పుచుండుటచే ఆయా పైరుల సాటుట పూర్తి అయిన కొంత కాలమునకుగాని సాగుబడి లెక్కలు తయారుకావు. గనుక ఎరువుల పంపిణీ చేయునాటికి సరియైన పైరువారీ, సమితివారీ లెక్కలు సరిగాలభ్యంకావు ఈవిషయం శ్రీయం టి. రాజాగారిమీటి వివారణకు వచ్చినప్పుడుకూడ చర్చకు వచ్చియున్నది. ఆ సంవత్సరం దాళవా సాగుచేసిన ఏరియాకు యూరియా కొరకు కారణం పట్టిపోట్లు ఎరువుల కొరకు యివ్వబడినవి అందుచేత అ ప్రాంతాలకు కలెక్టరుగా వున్న శ్రీ గంగోపాధ్యాయగారు జమాబందిలేదనే సరియైన లెక్కలు యివ్వజాలవనియూ, ఎప్పుడైనా ఎరువుల పంపిణీకి ఆయా గ్రామాలలో గత సంవత్సరం జమాబంది పిమ్మట తేలిన సాగుబడి లెక్కల ప్రకారం తేలిన పైరువారీ విస్తీర్ణములను యీ సంవత్సరం పంపిణీకి, యీ సంవత్సరం సాగుబడి లెక్కలు వచ్చే సంవత్సరం ఎరువుల పంపిణీకి ఆధారంగా తీసుకొనవలసినదే తప్ప మరొక మార్గం లేదు చెప్పినారు. ముఖ్యంగా పొగాకుపైరు లెక్కలను పెంట్రలు ఎత్తుకు కలెక్టరు వద్ద తెప్పించుటకుకూడ కొంత ప్రయత్నం జరిగినప్పటికి వారివద్దనుండి సహకారం లభ్యం కాలేదని తెలుస్తున్నది

ఆయా నిష్పత్తులలో ఆయా సమితులకు జిల్లా కలెక్టరు ఎరువుల పంపిణీ ప్రస్తుతం "ఇన్ని టన్నుల అమ్మోనియం సల్ఫేటుకు సమానమగు ఎరువులు" అని కోటా తత్త్వములు యిచ్చుచున్నారు. ఈ సందర్భంలో జిల్లా పరిషత్ కు ఖచ్చితమైన క్రొత్తచుగుటచే యిలా జరుగుచున్నది. పూర్వం సహకార సంస్థలక్రింద పంపిణీ యున్నప్పుడు ఏ ఎరువుకు ఆ ఎరువు అప్పటప్పటికి వున్న నిల్వలనుబట్టి పంపిణీ చేయుచుండెడివారం. ఆ పంపిణీ కమిటీలలో జిల్లా వ్యవసాయ కాళాధికారికూడా సభ్యులుగా ఉండెడివారు ఈ సందర్భములో సప్లయిలోవున్న ఎరువులను గురించి కొంత తెలుసుకొనవలసియున్నది.

(1) అమ్మోనియంసల్ఫేటు, ఇందులో తిరిగి (ఎ) సింధ్రీ రెండవలైన స్వదేశి పరుకు, (బి) దిగుమతి చేయబడిన ఇటలీ, రష్యా రెండవలైన విదేశి పరుకు, (2) యూరియా, (3) కాల్షియం అమ్మోనియం నైట్రేటు (సి. ఏ. ఎన్.) (4) అమ్మోనియం సల్ఫేటునైట్రేటు వానిలో సి. ఏ. ఎన్. యీ ప్రాంతములో బాగా వాడుకలోకి రాని కారణమున దాని విడుదలను ప్రోత్సహించుటకు ప్రభుత్వమువారు కాస్తుకు కొలపల యివ్వబడునని ఉత్తర్వు లిచ్చినారు. అటులనే యూరియా, ఎ ఎన్.ఎన్. కూడపప్లయి బాగా యుండుటచే యింటేల వాడుకలు కొలపల అమ్మకమవుతుని ఆశీకరుల్చి జరుగుచున్నవి.

ఈ సందర్భములో 'కాస్తుల కొలపల' అనుపద నిర్వచనంలో జిల్లా పరిషత్తు, జిల్లా మార్కెటింగ్ సంఘము వారికి భేదంఏర్పడి ప్రభుత్వమువారి నిర్ణయమగు కొరకు వారికి యివ్వబడినది. (4) ఆయా సమితులకు కలిగిన కోటాలను సమితి 1వ స్థాయి సంఘము ఆయా ప్రాథమిక సంఘములకు పైనచెప్పిన మార్గములప్రకారమే పంపకము చేయవలయును. (5) అలా పంచాయితీ సమితి స్థాయి సంఘము యిచ్చిన పంపిణీ జాబితాల ప్రకారమే జిల్లామార్కెటింగ్ సంఘము బట్వాడా చేయవలెను ప్రాథమిక సంఘములు రిటైలు డిపోలు పెట్టే సందర్భంలో కూడ కొన్ని మార్గములను ప్రభుత్వంవారు ఆదేశించినారు (6) గ్రామ పేరుకని పర్కిలకు ఒక రిటైలు సెంటరు అయినా వుండవలెను. (7) అప్పట వి. డి. ఓ. జారీ చేసిన కార్డులు ఆధారంగా పరుకు బట్వాడా చేయవలెను. (8) ఏ ప్రాథమిక సంఘమైనా (1) కోటాలలోగా అలాటు కాబడి పరుకు బట్వాడా తీసుకుపోనియెడల జిల్లా మార్కెటింగ్ సంఘము తమంత తామే స్వంతపర్చాలు చేసుకొని ఆ పరుకు ఏ ఏరియాకు ఉద్దేశింపబడినదో ఆ ఏరియా రైతులకు రిటైలుగా అమ్ముకొనవచ్చునని అధికారం యివ్వబడింది.

ఇంత విపులంగా ప్రభుత్వంవారు ఆదేశములు నిచ్చినను ఎలా, ఎక్కడ లోపములు జరుగుచున్నవి?

సమితుల మధ్య నిష్పత్తిలోపం

రైతాంగం ఏసంవత్సరమున కాసంవత్సరము పైరుల మార్పుచుండుటచే ఆయా పైరుల సాటుట పూర్తి అయిన కొంత కాలమునకుగాని సాగుబడి లెక్కలు తయారుకావు. గనుక ఎరువుల పంపిణీ చేయునాటికి సరియైన పైరువారీ, సమితివారీ లెక్కలు సరిగాలభ్యంకావు ఈవిషయం శ్రీయం టి. రాజాగారిమీటి వివారణకు వచ్చినప్పుడుకూడ చర్చకు వచ్చియున్నది. ఆ సంవత్సరం దాళవా సాగుచేసిన ఏరియాకు యూరియా కొరకు కారణం పట్టిపోట్లు ఎరువుల కొరకు యివ్వబడినవి అందుచేత అ ప్రాంతాలకు కలెక్టరుగా వున్న శ్రీ గంగోపాధ్యాయగారు జమాబందిలేదనే సరియైన లెక్కలు యివ్వజాలవనియూ, ఎప్పుడైనా ఎరువుల పంపిణీకి ఆయా గ్రామాలలో గత సంవత్సరం జమాబంది పిమ్మట తేలిన సాగుబడి లెక్కల ప్రకారం తేలిన పైరువారీ విస్తీర్ణములను యీ సంవత్సరం పంపిణీకి, యీ సంవత్సరం సాగుబడి లెక్కలు వచ్చే సంవత్సరం ఎరువుల పంపిణీకి ఆధారంగా తీసుకొనవలసినదే తప్ప మరొక మార్గం లేదు చెప్పినారు. ముఖ్యంగా పొగాకుపైరు లెక్కలను పెంట్రలు ఎత్తుకు కలెక్టరు వద్ద తెప్పించుటకుకూడ కొంత ప్రయత్నం జరిగినప్పటికి వారివద్దనుండి సహకారం లభ్యం కాలేదని తెలుస్తున్నది

ఆయా నిష్పత్తులలో ఆయా సమితులకు జిల్లా కలెక్టరు ఎరువుల పంపిణీ ప్రస్తుతం "ఇన్ని టన్నుల అమ్మోనియం సల్ఫేటుకు సమానమగు ఎరువులు" అని కోటా తత్త్వములు యిచ్చుచున్నారు. ఈ సందర్భంలో జిల్లా పరిషత్ కు ఖచ్చితమైన క్రొత్తచుగుటచే యిలా జరుగుచున్నది. పూర్వం సహకార సంస్థలక్రింద పంపిణీ యున్నప్పుడు ఏ ఎరువుకు ఆ ఎరువు అప్పటప్పటికి వున్న నిల్వలనుబట్టి పంపిణీ చేయుచుండెడివారం. ఆ పంపిణీ కమిటీలలో జిల్లా వ్యవసాయ కాళాధికారికూడా సభ్యులుగా ఉండెడివారు ఈ సందర్భములో సప్లయిలోవున్న ఎరువులను గురించి కొంత తెలుసుకొనవలసియున్నది.

(1) అమ్మోనియంసల్ఫేటు, ఇందులో తిరిగి (ఎ) సింధ్రీ రెండవలైన స్వదేశి పరుకు, (బి) దిగుమతి చేయబడిన ఇటలీ, రష్యా రెండవలైన విదేశి పరుకు, (2) యూరియా, (3) కాల్షియం అమ్మోనియ

బడ్జెట్ సమావేశాల్లో కూడ కమ్యూనిస్టు సభ్యుల్ని జైళ్లలో బంధించడం ఘోరాన్యాయం

వారిని తక్షణమే విడుదల జేయాలని ఉరవకొండ పంచాయతీ సమితి సభ్యుల వినతి

ఉరవకొండ, మార్చి 19

బడ్జెటు సమావేశాలు జరుగుతుండగా అనేక మంది కమ్యూనిస్టు శాసన సభ్యులను నిర్బంధించి జైళ్ళలో ఉంచడం సబబు గాదని, అది జాతీయ ఐక్యసంఘటనకు విఘాతం కల్గిస్తుంది కనుక కమ్యూనిస్టు నాయకులందరిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిగారికి అనంతపురం జిల్లా ఉరవకొండ పంచాయతీ సమితి సభ్యులు 39 మంది ఒక మెమొరాండం పంపారు.

ముఖ్య మంత్రికి, శాసనసభ ప్రతిపక్ష నాయకురాలికి ఈ విజ్ఞప్తి ప్రతిని వారు పంపారు.

సంతకాలు చేసినవారు శ్రీయుతులు జి. సి. వెంకన్న ఎం ఎల్ ఏ, (పంచాయతీసమితి అధ్యక్షులు), టి. రంగన్న (ఛాయాపురం), సి. హనుమంతరెడ్డి (వేలుచెరుగు), సి. నాగన్న (లుభగవి), జామా వెంకటస్వామి (హావళిగి), పెద్ద హనుమంతు (చిన్న హోతూరు), ఎ సి. తిప్పారెడ్డి (పాండవపాళ్యం), కె సి పులయ్య (గడేకల్లు), బి. వెంకటేశ్వర్లు (ఆమిద్యాల), సి. యెర్రప్ప (మూగొ పురం), యం. చెనమల్లప్ప (చిన్న ముషుళ్ళు), పాటిల్ శివనాగగౌడు (దొణేకల్లు), యస్. పెద్దరామప్ప (పెద్ద ముష్టూరు), పాటిల్ రామిరెడ్డి (గంజికుంట), కె సుంకప్ప (తట్రకల్లు), సి. హెచ్. కోటిరెడ్డి (కొత్తకోట), బి హనుమంతరెడ్డి (ధర్మపురి), కె షేక్. హామద్ సాహెబ్ (కత్తెరవల), కె. యస్. రామారావు (టి సి ప్యాపిలి), ఆర్. రామిరెడ్డి (పెరిమెట్ల), టి ఓబళప్ప (ఉరవకొండ), కె. లలితాదేవి (హావళిగి), గుర్రం గంగమ్మ (ఉరవకొండ), సి. వెంకటరమణప్ప (లత్తవరం), కె బి కేశన్న (వెలిగొండ), యేళేంజి నీలకంఠప్ప (విడపనకల్లు), జి. తిమ్మారెడ్డి (కడుపాడు), పాటిల్ మల్లేశ గౌడు (పాల్తూరు), బి. రామిరెడ్డి (కరక ముక్కల), యస్. కుమారప్ప (మోపిడి), కె. యల్లప్ప (చీకలగుర్కి), కె. బి నన్నూరప్ప (రేణుమాకులపల్లి), బి. వకీలేశప్ప (చాబాల), కేలపాటి చంద్రప్ప (నింబగల్లు) చిన్న ఓబన్న (వజ్రకరూరు), డి. లింగారెడ్డి (కొత్తకోట), పున్నంభీమప్ప (కొనకొండ్ల), పాటిల్ రాజన గౌడు (గూళ్యాళ్యం), బి. కొండారెడ్డి (వెంకటాంపల్లి)

కావలితాలూకా ప్రముఖుల అర్జీ

కమ్యూనిష్టుపార్టీ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘ, ట్రేడ్ యూనియన్ కార్మిక నాయకులను విడుదల చేయాలని ముఖ్య మంత్రిని కోరుతూ కావలి తాలూకా ప్రముఖులు ఒక మహజరు పంపించారు.

సంతకములు చేసిన ముఖ్యులు: శ్రీయుతులు షేకు భాషిం, (కార్యదర్శి, కావలితాలూకా వ్యవసాయ కార్మిక సంఘం), శ్రీమతి మునగాల వెంకలమ్మ (కావలితాలూకా కమ్యూనిస్టు కమిటీ సభ్యురాలు), పిన్నిబొయిన నరసింహం (కార్యదర్శి చింతలగిరి వారి ఖండిక గ్రామ యువజన సంఘం, వేములూరు) రామయ్య (వైస్ ప్రెసిడెంటు, జక్కేపల్లి గూడూరు గ్రామ పంచాయతీ), బొలిగర్ల గంగయ్య (కావలి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సభ్యులు), బొలిగర్ల చిన్నయ్య (కార్యదర్శి పశులార్థ సహకారపరపతి సంఘం, బోడగుడిపాడు వెలిగేటి చినమాల కొండయ్య (ప్రెసిడెంటు, బోడగుడిపాడు గ్రామ పంచాయతీ), గునుపాటి చినమాల కొండయ్య (వైస్ ప్రెసిడెంటు, బోడగుడిపాడు గ్రామ పంచాయతీ), బండ్ల తాతయ్య (మెంబరు, బోడగుడిపాడు గ్రామ పంచాయతీ), పాపన చెంచయ్య (ప్రెసిడెంటు, జక్కేపల్లిగూడూరు గ్రామ పంచాయతీ), గునుపాటి రామిరెడ్డి (ప్రెసిడెంటు, బోడగుడిపాడు గ్రామ పశులార్థ సహకారపరపతిసంఘం) యన్నా బత్తిన బలరామయ్య (వైస్ ప్రెసిడెంటు, లోగోలు గ్రామ పంచాయతీ).

నెల్లూరు జిల్లా కావలి తాలూకా జక్కేపల్లి గూడూరు గ్రామ ప్రజలు 176 మంది సంతకాలు, వేలిముద్రలు వేసిన మహజరును ముఖ్య మంత్రి నీలం సంజీవరెడ్డిగారికి మార్చి 18 న పోస్టు ద్వారా పంపించారు. కావలి తాలూకా బోడగుడిపాడు గ్రామ ప్రజలు 105 మంది సంతకాలు (వేలిముద్రలు వేసిన మరొక మహజరును ముఖ్య మంత్రికి మార్చి 18 న పంపించారు.

ఆచంటబ్లాకు ప్రముఖుల తంతి

పశ్చిమగోదావరిజిల్లా ఆచంట బ్లాకు మంచి 26 మంది ప్రముఖులు తంతి ద్వారా కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదల చేయవలసినదిగా ముఖ్య మంత్రికి విజ్ఞప్తి గావించారు.

శ్రీయుతులు కలిచేటి సత్యనారాయణ (మాజీ వైస్ ప్రెసిడెంటు, ఆచంట పంచాయతీ), సెక్కాంటి రామదాసు (కోడమంచిలి పంచాయతీ వైస్ ప్రెసిడెంటు), తమ్మిరెడిసుబ్బారావు ఆచంట టూరిస్ట్ బ్యాంకు డైరక్టరు, ఆ ఆచంట ప్రభుత్వ నిర్మాణం ఆలస్యమయిందని పంచాయతీ మాజీ ఉపాధ్యక్షులు), తన్నీరాయి సుబ్బారావు (చినమల్లం గ్రామ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి), చేకూరి పుల్లారావు గారు (ఆచంట బ్లాకు యువజన సమాఖ్య అధ్యక్షులు), నుద్దుల భీమశంకరం గారు (ఆచంట పట్టణ పైలట్ యూనియన్ అధ్యక్షులు), ఎం వి. కృష్ణారావు (పశ్చిమ గోదావరిజిల్లా విద్యార్థి నాయకుడు), మన్నే సోమరాజు, సెక్కాంటి సుబ్బారావు, సెక్కాంటి రామకృష్ణారావు, మన్నే రామారావు, గోపినీడి శేషయ్య, మన్నే సూర్యనారాయణ, సెక్కాంటి గోపాలస్వామి, లైట్ల రామమూర్తి, సెక్కాంటి నాగేశ్వరరావు, మడివర్ల అరవాలు, సత్యవాడ సీతారామయ్య, పరగళ్ళ వెంకట రామకృష్ణారావు, తమ్మినీడి సత్యనారాయణ, మన్నే సుబ్బారావు, బలుసు సుబ్బారావు, మన్నే రామన్న, తమ్మినీడి ఆదినారాయణ, సెక్కాంటి సుబ్బారావు గార్లు. (వి. వి)

నర్సాపురం ప్రముఖుల మహజర్

ఎట్టి నేరారోపణ లేకుండా అరెస్టు చేసిన కార్మిక, కమ్యూనిస్టు డిటెన్యూలను వెంటనే విడుదల చేయాలని పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నుండి ఈ క్రింది ప్రముఖులు అర్జీ పంపారు.

శ్రీయుతులు దంతులూరి భూపతిరాజు (అడ్వొకేట్ నర్సాపురం), శ్రీనివాసరావు (అడ్వొకేట్ నర్సాపురం), జక్కంశెట్టి వెంకటేశ్వరరావు (అడ్వొకేట్ నర్సాపురం), కె. వి చింతామణి (కార్యదర్శి హోటల్ వర్కర్సు యూనియన్), వి. వి. గోపాలరాజు (కార్యదర్శి పట్టణ కమ్యూనిస్టు కమిటీ), ఆకవు గంగరాజు (ప్రెసిడెంటు చేపల సొసైటీ), చెమిడు బంగారావు నర్సాపురం (కార్యదర్శి (గుడ్లు ఉత్పత్తి ఎగుమతిదార్ల సంఘం). నర్సాపురం 6 వ వార్డు కమ్యూనిస్టు కమిటీవారు 50 సంతకములతో మరొక మహజరు పంపించారు

బేతపూడి వ్యవసాయ కార్మిక సంఘం తంతి

కమ్యూనిస్టు డిటెన్యూలను వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి రేపల్లెతాలూకా బేతపూడి గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం టెలిగ్రాం పంపించింది.

కల్మలచెర్వు శాఖ తీర్మానం

హుజూరాబాద్ తాలూకా కల్మలచెర్వు గ్రామ కమ్యూనిస్టుశాఖ ఈ నెల 16 వ తేదీన సమావేశమై జైళ్ళలో నిర్బంధించిన కమ్యూనిస్టు నాయకులను ఇప్పటికైనా వెంటనే విడుదలచేయాలని విజ్ఞప్తి చేస్తూ తీర్మానించింది.

అంబాజీపేట స్వర్ణకారుల హర్తాళ్

అంబాజీపేట, మార్చి 18

ప్రభుత్వం ప్రవేశపెట్టిన బంగారం కంట్రోలు నిబంధనలను నిరసిస్తూ, తూ. గోదావరిజిల్లా అంబాజీపేటలో గత మూడు రోజులుగా దాదాపు 100 మంది స్వర్ణకారులు, సగల కర్తకులు హర్తాళ్ జరిపారు.

సంద్యాలలో

కర్నూలుజిల్లా సంద్యాల పట్టణ కొండి బంగారు వర్తకులు, బంగారు పనివారలు గత మూడు రోజులు దుకాణాలు మూసివేసి శాంతియుతంగా హర్తాళ్ జరిపారు. 15 న ఉదయం సుమారు 500 మంది పురుషులుగుండా పూలేగింపు జరిపారు. ఆ తర్వాత శ్రీ మారుతి వ్యాయామ మండలి ఆవరణలో పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ ఆత్మకూరు నాగభూషణం శెట్టిగారి అధ్యక్షతన బహిరంగసభను జరిపారు

గత ఫిబ్రవరి 9 వ తేదీనాటికి అమ్మకం కాకుండ నిలువవుండిపోయిన వస్తువులు, రాళ్ళు, ముత్యాలు, సాదా నగలు యావత్తు అమ్ముకొనుటకు 1968 జూన్ నెలాఖరువరకు అనుమతించవలెనని ఒక తీర్మానంచేశారు.

బంగారు, వెండిని చేతితో ముట్టి పేస, కరిగించి ఇచ్చే లేజాపు అంగళ్ళవాండ్లకు ఉచిత లైసెన్సులు యిస్తూ, యథాతథంగా పనిచేసుకొనుటకు అనుమతి యివ్వవలసినదిగా తీర్మానం చేశారు.

జోగిపేటలో

జోగిపేటలో బంగారు వర్తకులతో సహా 100 మంది స్వర్ణకారులు బంగారు కంట్రోలు నిబంధనలపట్ల నిరసనగా మార్చి 14 నుండి 16 వరకు దుకాణాలను మూసివేశారు. మూడు రోజులుగా వ్యాపారం సాగలేదు.

అంతకుముందు ఈ నెల 14 వ తేదీన శ్రీ లింగంపేట వెంకటేశంగారి గృహంలో స్థానిక స్వర్ణకారులు సమావేశమై శ్రీ లింగంపేట వెంకటేశంగారు అధ్యక్షులుగా ఒక కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

నర్సాపురం ప్రముఖుల మహజర్

ఎట్టి నేరారోపణ లేకుండా అరెస్టు చేసిన కార్మిక, కమ్యూనిస్టు డిటెన్యూలను వెంటనే విడుదల చేయాలని పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నుండి ఈ క్రింది ప్రముఖులు అర్జీ పంపారు.

శ్రీయుతులు దంతులూరి భూపతిరాజు (అడ్వొకేట్ నర్సాపురం), శ్రీనివాసరావు (అడ్వొకేట్ నర్సాపురం), జక్కంశెట్టి వెంకటేశ్వరరావు (అడ్వొకేట్ నర్సాపురం), కె. వి చింతామణి (కార్యదర్శి హోటల్ వర్కర్సు యూనియన్), వి. వి. గోపాలరాజు (కార్యదర్శి పట్టణ కమ్యూనిస్టు కమిటీ), ఆకవు గంగరాజు (ప్రెసిడెంటు చేపల సొసైటీ), చెమిడు బంగారావు నర్సాపురం (కార్యదర్శి (గుడ్లు ఉత్పత్తి ఎగుమతిదార్ల సంఘం). నర్సాపురం 6 వ వార్డు కమ్యూనిస్టు కమిటీ

చెల్లించిన తక్కావీలకు కూడా తిరిగి నోటీసులు!

ఖమ్మం తాలూకాలో చిత్రమైనతాఖీదులు

ఖమ్మం, మార్చి 19

లోగడ చెల్లించిన తక్కావీ ఋణం బాయిదా మొత్తాలకు సరిగా కడకుండా ఖమ్మం తాలూకా అధికారులు రైతులకు నోటీసులు జారీ చేస్తున్నారు.

ఈ నోటీసులు యిచ్చిన తక్షణం డబ్బు చెల్లించకపోతే జాప్తీ జప్తు నోటీసుగా చెప్పి జప్తులు చేస్తామని రెవిన్యూ అధికారులు బెదరిస్తున్నారు. దీనికి యీ క్రింది రెండు ఉదాహరణలు.

1. ఖమ్మం తాలూకా కామునందగ్రామంలో శ్రీ వంకాయల పాటి చంద్రయ్యగారు 1953-59 లో ఆయిల్ యింజనుకోసం రు. 1648/- లు తీసుకున్నారు. ఈ బాకీ నిగదువనూళ్లకువచ్చినప్పుడు 25-5-62, తేదీన రు. 450/-లు 8-6-62 తేదీన మరో రు. 500/- లు మొత్తం రు. 950/- లు చెల్లించారు. కాని యీ సంవత్సరం తిరిగి యీ రైతు రు. 3009/- లు కట్టాలని జప్తు నోటీసు యిచ్చారు.

2. శ్రీకరం కాయలపాటి రామయ్యగారు కూడా అదే సంవత్సరంలో ఆయిల్ యింజనుకోసం రెండు వేలు తీసుకున్నారు. నిరుటి వసూళ్ళలో 16-5-62 తేదీనాడు 914 07, రూపాయలు, 8-6-62 నాడు రు 550 లు మొత్తం రు1463 07లు జమ యిచ్చారు. కాని యీ సంవత్సరం యిచ్చిన జప్తు నోటీసులో యీ రైతు రు 1867 19 లు బాకీ చెల్లించాలని వుంది. అంటె నిరుడు చెల్లించిన 550 రూపాయలు లెక్కలోనికి రాలేదు. ఇదేమన్యాయమని రైతులు అడిగితే మాకు తెలియదు మేము యిచ్చిన నోటీసు ప్రకారంగా దాఖలు చేసి మీకు రావల్సివుంటే చెయ్యగా ఫిర్యాదు చేసుకోమంటున్నారు. (వి. వి.)

ఉద్యోగాలు యిప్పిస్తానని, బంజర్లు యిప్పిస్తానని ప్రజల నుండి డబ్బు తీసుకొన్న ఆరోపణపై కైలూరు పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ ఓగిరాల ఏసుదాసు అనే వ్యక్తిని 16 వ తేదీన అరెస్టుచేశారు.

రిక్షా కార్మికులుగామారిన స్వర్ణకారులు

నర్సాపురం, మార్చి 18

పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం స్వర్ణకారుల కోర్కెపై వారికి 8 రిక్షా లైసెన్సులు యివ్వబడ్డాయి నిరుద్యోగులైన ఈ స్వర్ణకారులు తమకు వృత్తులు కల్పించవలెనని కోరుతూ సబ్ కలెక్టరుకు ఒక విజ్ఞప్తినందజేశారు. వారి విజ్ఞప్తిని కలెక్టరు శ్రద్ధతో విని, ప్రభుత్వం వారికి తెలియపర్చి తగు సహాయం చేస్తామని చెప్పారు.

స్వర్ణకారుల సంఘమునకు నూతనముగాయిచ్చే రిక్షా లైసెన్సులు యిప్పించినయెడల ఆ ఆధారముగా జీవయాత్ర గడుపుతామని వారు విన్నవించుకొన్నారు.

వారి కోర్కె ప్రకారం 8 రిక్షాలు స్వర్ణకారుల సంఘమునకు మంజూరుచేసినట్లు చెప్పారు.

ధరల పెరుగుదల నరికట్టడానికి విశాఖపట్నంలో పౌర సంఘం

విశాఖపట్నం, మార్చి 19

ధరలుపెరిగి పోకుండా చూడటానికి విశాఖపట్నంలో ఒక పౌర సంఘం ఏర్పడి, కొంత గణనీయమైన కృషి చేసింది.

హోటళ్ళలో తినుబండారాలు 7 న. పై లున్న వి 8 న. పై లకు 18 న పై లున్న వి 15 న. పై, కాఫీ 18 న. పై నుండి 20 న. పైలకు పెరిగాయి. ఇంకా కొన్ని యితర తినుబండారాల ధరలు యీ నెల 10 వ తేదీ నుండి హోటలు యజమానుల సంఘ తీర్మానానుసారం పెంచబడ్డాయి.

బస్సు స్టేజీలు మార్చు చేసిన పలితంగా లోగడ 7 న. పైకు తీసుకునే దూరానికి 0-12 న. పై చేశారు.

సినిమా హాళ్ళలో టిక్కట్ల ధరలు కూడా విపరీతంగా పెంచబడ్డాయి

సీసా కిర్సనాయిలు ధర 0-40 న. పైకు పెంచబడింది. ఇలాగే ఇంకా అనేకవస్తువుల ధరలుకూడా పెరిగాయి

వీటన్నిటివల్ల బాధకు గురైన సామాన్యునిపై భారాన్ని తగ్గించడానికి యీ నెల 8 వ తేదీ, 9 వ తేదీలలో 'సిటిజన్స్ కౌన్సిల్ సొసైటీ' అనే పేరిట శ్రీ వై. కోటకోటరావు అధ్యక్షులుగా శ్రీ యం. జి. కె. మూర్తి, శ్రీ సోమయాజుల సుబ్బారావుగారలు కార్యదర్శులుగా ఒక సంఘం ఏర్పడింది. ఇది మెస్సర్ హోటలు తినుబండారాల ధరల తగ్గింపుకు ఆందోళన ప్రారంభించింది ఇదే సమయంలో పట్టణంలోని అన్ని రాజకీయ పక్షాల, వ్యాపారుల, కృషి, కార్మిక తదితర సంస్థలకు (ప్రాతినిధ్యవహించేవగా, విద్యుత్ ప్రాతినిధ్యంగలదై ధరల తగ్గింపేగాక, పట్నానికి నీటి సరఫరా, మురుగునీటి పథకం, పారిశ్రామిక ప్రణాళికలు, కూరగాయల సప్లయి స్కీములు వగైరా నిమిత్తం ఆందోళన చేయుటకు యిట్టి సంస్థ శాశ్వతమైనదిగా ఏర్పర్చాలన్న తలంపు గలిగింది. ఇందులకై 20 మంది ప్రముఖుల ఆహ్వానంతో 16వ తేదీ సాయంత్రం పోర్టుడైక్ లాడ్జిలో ఒక సభ యేర్పరచబడింది. మొదట యేర్పడిన సంఘం ఏర్పరచడానికి, రెండవ సంఘం యేర్పరచడానికి అవలంబించిన పద్ధతుల్లోని లోటుపాట్లని విమర్శిస్తూ పోటీగా రెండు సంస్థలు యేర్పడకుండా నివారించాలన్న తలంపుతో శ్రీయుతులు ఎం. వి భద్రం, నిర్మల సోమయాజులు ఎం. ఎల్. సి. గారలు చొరవ తీసుకొన్నారు. ఫలితంగా 16వ తేదీన లాజ్జి పోర్టుడైక్‌లో శ్రీ బుద్ధిరాజు శ్రీనివాస మల్లికార్జునరావు గారధ్యక్షతన జరిగిన సభలో యిప్పటికే యేర్పడిన పౌర సంక్షేమ సంఘాన్ని పరిణామక్రమంలో విశదీకరించి విస్తృతి పరచాలనీ ఆ సంస్థ ద్వారానే ఆందోళన కొనసాగించాలని తీర్మానించబడింది.

ఈ కృషి ఫలితంగా హోటలు యజమానుల సంఘం మార్చి 17 వ తేదీనుండి తినుబండారాల రేట్లను మార్చి 10 శాతం పూర్వమున్న మేరకు తగ్గించారు.

ఈ పరిస్థితులలో పౌర సంక్షేమ సంఘం 17 వ సమావేశమై సంఘ కార్యకర్తల సంఖ్యను, కార్యవర్గం సంఖ్యను పెంచుటకు అంగీకరిస్తూ, వివరాలను తర్వాత సమావేశానికి ఏవి శ్రేయస్కరమని భావిస్తామో దానిని చేస్తామని సభవారికి హామీ ఇస్తున్నాన"ని శ్రీమతి సిరిమావో అన్నారు.

అభివృద్ధి నిరోధకుల ఓటమికి కమ్యూనిస్టు పార్టీ నూత్నదృక్పథం

శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డి ప్రశంస

వెంకటేశ్వరపెద్దు, మార్చి 18

మాజీ శాసనసభ్యులు శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు.

డబ్బే ఉపన్యాసాల్లో కమ్యూనిస్టు పార్టీ వైఖరిని గురించి, కమ్యూనిస్టు అభివృద్ధి నిరోధకులు గెలువకుండా వుండేందుకు కాంగ్రెసుఅభ్యర్థిని బలపరచాలన్న పార్టీ కేంద్ర కార్యదర్శివర్గం నిర్ణయం హర్షించతగినది

మితవాదపార్టీల గెలుపు దేశఅభివృద్ధికి నష్టం. ఈ విషయాన్ని కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీలు రెండూ అంగీకరించిన విషయమే

కమ్యూనిస్టుపార్టీ తానునమ్మిన పద్ధతిని జంకులేకుండా అమలు పెట్టుటకు తీర్మానించింది ఈ పద్ధతిని కాంగ్రెస్ పార్టీకూడా అనుసరించడం అవసరం.

కాంగ్రెస్ పార్టీలోని అధ్యక్షయత్నాదులు దేశాభ్యుదయంకోరి మితవాద పార్టీలను ఓడించుటకు, సరైన నిర్ణయం తీసుకోవలెనని కాంగ్రెస్ పార్టీ సైన వొత్తిడి తీసుకొని రావలెనని విజ్ఞప్తి చేయుచున్నాను."

పరిశ్రమలపద్దుపై చర్చ

హైదరాబాద్, మార్చి 19

ప్రభుత్వ రంగంలో ఉన్న పరిశ్రమల రాబడి అంతంతమాత్రంగానే ఉంది ఆంధ్ర పేపర్ మిల్లు, గూడూరు సిరమిక్ ఫ్యాక్టరీపై పెట్టిన పెట్టుబడికి తగ్గట్టుగా పని జరగటంలేదని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పూల సుబ్బయ్య పరిశ్రమలపద్దుపై ప్రసంగిస్తూ అన్నారు

కర్నూలు జిల్లాలోని గిద్దలూరు తాలూకా, మార్కాపూర్ తాలూకా, గుంటూరు జిల్లాలోని దుగుళ్లకొండ తాలూకాలలో పలకల పరిశ్రమాభివృద్ధికి చక్కటి అవకాశాలున్నా ప్రభుత్వం అశ్రద్ధవహిస్తున్నది కొంతమంది వ్యక్తులకు ఆ క్వారీలను లీజు కిస్తున్నది తద్వారా వాళ్ళు పెద్దఎత్తున లాభాలు గడిస్తున్నా, ప్రభుత్వానికి ఒక 50 పైసా మాత్రం రాయల్టీగా ఇస్తున్నారు. అందువల్ల ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకొని ఆ క్వారీలను స్వాధీనం చేసుకోవాలి. దానిని ప్రభుత్వమే చిన్న పరిశ్రమలకు సప్లయి చేయాలి. ఈ చిన్న పరిశ్రమలకు ప్రభుత్వమే అప్పులయిచ్చి వాటిఅభివృద్ధికి కృషి చేయాలి అన్ని అవకాశాలు ఉండికనీసం 10 వేలమందికి ఉద్యోగకల్పన కల్పించగల, పరిశ్రమపట్ల ప్రభుత్వ అశ్రద్ధకు కారణం కనుపించదు.

ఇంకా ఈ పద్దుపై జరిగిన చర్చలో కాంగ్రెస్ సభ్యులు కృష్ణంరాజు బపట్లూర్, వి రామారావు, కాంగ్రెస్ వెంకటరత్నం, జి సి వెంకన్న (ఇండిపెండెంట్) తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు వైద్యోద్యోగ సంఘకార్యదర్శి బర్తరఫ్: ప్రదేశ్ సంఘ నిరసన

విశాఖపట్నం, మార్చి 19

గుంటూరు వైద్యోద్యోగ సంఘ కార్యదర్శి శ్రీ కె ప్రసాదరావుగారిని బర్తరఫ్ చేసిన ఆస్పత్రి సూపరింటెండెంట్ చర్యను తీవ్రంగా నిరసిస్తూ, అత్యవసర పరిస్థితులలో ఎంతో అవసరమైన ప్రభుత్వ శాఖలలో ఈ విధంగా అశాంతిని కేపుతున్న అధికారుల చర్యలను అరికట్టి పారిశ్రామిక శాంతి తీర్మానాన్ని అమలు జరపాలని కోరుతూ విశాఖపట్నంలోని ప్రదేశ్ వైద్యోద్యోగ సంఘం ఒక ప్రకటన చేసింది

బోడగుడిపాడులో కమ్యూనిస్టుపార్టీ విధి

బోడగుడిపాడు, మార్చి 19

నెల్లూరుజిల్లా కావలితాలూకా బోడగుడిపాడు గ్రామంలో ఈ నెల 16 వ తేదీన కమ్యూనిస్టుపార్టీకి ఈ క్రిందివారు నిరాశాలాచారు:

శ్రీ బొలిగర్ల చిన్నయ్య యిర్సు ధాన్యం, 1 రూపాయలు, శ్రీ కలిచేటి చిన మాలకొండయ్య యిర్సు ధాన్యం, శ్రీ గునుపాటి రామిరెడ్డి యిర్సు ధాన్యం, శ్రీ బొలిగర్ల గంగయ్య ఒక్కరూపాయి.

భారతదేశంలో చేపల పరిశ్రమ నిపుణుల పర్యటన

విశాఖపట్నం, మార్చి 18

అమెరికాలోని కాలిఫోర్నియాలో స్టాంగుబడి, ఆ దేశాలలో సముద్ర ఆహారంపట్టి, నిల్వజేయడంలో చేసుకొనిన పెద్ద కంపెనీ వాన్ కాంప్ పీ ఫుడ్ కంపెనీ అధ్యక్షులు జి సి వాన్ కాంప్, డైరక్టర్ డాక్టర్ ఫాక్సుక్‌లు మొన్న నిర్మాణ సర్క్యూట్ హౌస్‌లో విలేకరులతో గోష్ఠిజరిపారు

వి కిరుపురూ ప్రస్తుతం భారత ప్రభుత్వ ఆహ్వానంపై మన దేశం పర్యటిస్తున్నారు. ఇప్పటికే గోవా, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాల తీరప్రాంతాలను దర్శించారు. యంత్ర పాటుతో చేపలపట్టను యిరోధకం చేయడానికి, వాటి నిల్వకు ఆధునిక పద్ధతులను గరపడంలో అభివృద్ధి సాధించడానికి మన దేశంలోగల అవకాశాలను గూర్చి బృందం పరిశీలించి, కేంద్రప్రభుత్వానికి తమ నివేదిక సమర్పించుతుంది ఈ బృందానికి కొచ్చిన్‌లోని తీరప్రాంతమత్స్య కేంద్రం డిప్యూటీ డైరక్టర్ శ్రీ యం. పి. పెరుమాల్ లైజాన్ ఆఫీసర్‌గా వెంటనున్నారు.

ఆంధ్రప్రదేశ్ మత్స్య పరిశ్రమశాఖ డైరక్టర్ శ్రీ జి వి యస్ మణిగారు ఆంధ్రప్రాంతి పర్యటనలో బృందం వెంటనున్నారు. విశాఖపట్నంలోని ప్రదేశ్ ప్రభుత్వ మత్స్యశాఖ అసిస్టెంటు డైరక్టర్ శ్రీ యం. వెంకటేశ్వరరావు విశాఖజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ రాజా పాశి పతిరాజు గారలు బృందం వెంటవుండి విశాఖపట్నంలోని తీర ప్రాంత మత్స్యకేంద్రాన్ని, మత్స్య పోషణ క్షేత్రాన్ని వర్ణగారలు చూపారు

ఈ సంస్థ సహకారంతో భారత దేశంలో మత్స్య ఆహారం అభివృద్ధి, పథకాలకు ఒక పథకం కార్యరూపకం రేపే యేర్పడగలదనుకుంటున్నాం. (వి. వి)

సభలు - సమావేశాలు

దక్షిణ నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం మార్చి 28, 29, 30 తేదీలలో నెల్లూరులో జరుగుతుంది 28 న ఉదయం 10 గంటలనుండి సమావేశం ప్రారంభమౌతుంది. రాష్ట్ర సమితి కార్యదర్శి శ్రీ పులి రాజశేఖర్ రెడ్డిగారు పాల్గొంటారు.

* * *

గుంటూరు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం మార్చి 22 సాయంత్రం 6 గంటల నుండి చీరాలలో జరుగుతుంది. సభ్యులు చీరాల ఓపెన్ థియేటర్ వద్దకు రావలయును.

* * *

పశ్చిమ గోదావరిజిల్లా అత్తిలి బ్రాంచి కమ్యూనిస్టు కమిటీ సమావేశం మార్చి 23 న ఉదయం 10 గంటలకు కామవరంలో జరుగుతుంది జిల్లా సమితి కార్యదర్శి శ్రీ రామారావు హాజరవుతారు.

* * *

ఈ నెల 24 వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు బందరులో బహిరంగసభ జరుగుతుంది. జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె యస్ ఆర్. ఆంజనేయశాస్త్రి శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావుగార్లు ప్రసంగిస్తారు.

* * *

కర్నూలు కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం ఈ నెల 23-24 తేదీలలో కర్నూలులో జరుగుతుంది.

* * *

నెల్లూరుజిల్లా కావలితాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ, ఆహ్వాన సమావేశం కావలిలో మార్చి 31వ ఉదయం 10 గంటలకు జరుగుతుంది.

గోదావరి లంకభూముల్లో పొగాకు పంటకు తెగుళ్లు

ముమ్మిడివరం, మార్చి 18

అమలాపురం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ రెడ్డి కొండలరావుగారు యిలా ప్రకటిస్తున్నారు:

డెల్టాప్రాంతపు గోదావరిజిల్లా రాజమండ్రి దిగువ కోనసీమప్రాంతపు గోదావరి లంకభూములలో యీ సంవత్సరం జేవ వారీపొగాకు పంటపోయి రైతాంగం విపరీతమైన నష్టానికి గురిఅయ్యారు. సారవంతమైన యీ లంకభూములలో ప్రసిద్ధి కెక్కిన జేవవారీపొగాకు కనీసం ఎకరానికి రు. 6 వందలరూపాయలు చొప్పున పెట్టుబడిపెట్టిపండిస్తున్నారు.

ఈ సంవత్సరం యీ పొగాకుపంటకు పేనుతెగులుపట్టి తోటలు నాశనమైనవి. కలాంలో నివారణ మందులు చల్లినా కొన్ని తెగుళ్లు తాత్కాలికంగా వాల్లగోలలు తగ్గినట్లు కనించాయి. గాని పంట పుంజుకొనలేదు.

ఈ భూములలో అత్యధిక భాగం ఫ్రీ లేబర్ కోపరేటివ్ సొసైటీలు, ఆర్ కాసుసొసైటీలకు చెందిన వగుటచే యీ భూముల స్వీకరణ మార్చి 10 వ తేదీనాటికి చెల్లించవలసియుంది. అప్పు చెల్లించని రైతులకు వచ్చే సంవత్సరం నుండి సొసైటీలకు సంబంధించిన భూములు లీజు కివ్వరు. ఆ కారణంగా రైతులు మిక్కిలి ఆందోళన చెందుచూ అప్పో సప్పో చేసి చెల్లించుతారు. వరి, కొబ్బరిపంటలు దెబ్బతిని ఆదాయం తగ్గుటవల్ల మరి పుక్కిరిబిక్కిరిగా వుంది

సామాన్యంగా సొసైటీలో లీజు తీసుకొన్న భూములలో పొగాకుపంటే కొన్ని వాణిజ్యపంటలు పండించరాదనే నిబంధనవల్ల ఆ విధంగా పండించిన భూములకు పెట్టుబడికూడా వేస్తారు.

పొగాకుకు సంబంధించిన యీ విపరీతనష్టం కారణంగా ఎకరానా రైతులు మార్చి 10 వ తేదీనాటికి సగటున పన్నులు చెల్లించలేకపోయి యుండినను, ఈ గడువును ఫసలీ ఆఖరికి (జూన్ నెలాఖరుకి) పొడిగించి, అప్పటికి పూర్తిగా చెల్లించిన రైతులందరికి యథావిధిగా యీ సొసైటీభూములు లీజుకి యివ్వాలనీ, యీ సంవత్సరపు ప్రత్యేకపరిస్థితిదృష్ట్యా యిట్టి భూములకు వెనాల్టీలు విధించకుండా సాధారణపు పన్నులమీతమే వసూలుచేయాలనీ, మరీ అధ్యాయంగా పంటలుపోయి వేలకిస్తులు చెల్లించుటకు స్తోమతలేని పేద రైతులకు రెమిషన్ యివ్వాలనీ కోరుచున్నాము."

ప్రభుత్వ నివేదిక

(8 వ పేజీ తరువాయి)

మరో క్షేత్రం ఏర్పాటు విషయంలో నిర్మాణానికి సంబంధించిన వివరాలకు తుదిరూపం కల్పిస్తున్నారు ఇది ఈ సంవత్సరం ప్రారంభించబడుతుందని ఆశిస్తున్నారు. పంజాబులోని హిస్సారులో ఒక క్రొత్త ట్రాక్టర్ శిక్షణ కేంద్రం నెలకొల్పబడుతోంది బుడ్నీలో ఇప్పటికే ఇటువంటి శిక్షణ కేంద్రం ఒకటి పని చేస్తున్నది.

"పశుసంపదాభివృద్ధి కొరకు గాను కీలక గ్రామ బ్లాకుల కార్యక్రమం, 'గోసదనులు', "గోశాలలు" మొదలైనవాటికి ప్రాధాన్య మిస్తూ మరిక

ఆయుధ సరఫరాకు పశ్చిమరాజ్యాల పరతులు

కమ్యూనిస్టు - జనసంఘ సభ్యుల మధ్య రాజ్యసభలో వాగ్వాదం

న్యూఢిల్లీ, మార్చి 20

రాజ్యసభలో అప్రోపియేషన్ బిల్లుపై నేడు జరిగిన సందర్భంలో పాశ్చాత్య దేశాల సైనిక సహాయ మరతులనుగురించీ, ముంతులపై వచ్చిన అవినీతి ఆరోపణలను గురించీ, పరిశీలించడానికి ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలనే డిమాండు గురించీ జనసంఘ సభ్యులకు, కమ్యూనిస్టు సభ్యులకు వాగ్వాదం జరిగింది.

పాశ్చాత్యదేశాల సైనిక సహాయానికి విధించిన మరతులు, 'ఆయుధాలను భారత దేశం ఏవిధంగా ఉపయోగించేదీ' పరిశీలించే హక్కును అమెరికా, ఇంగ్లాండు ప్రతినిధులకు కలుగచేస్తున్నాయనీ, అందువలన ఆ మరతులు "మన సార్వభౌమాధికారానికి భంగం" కల్గిందడమేనని శ్రీ భూపేశ్ గుప్త విమర్శించారు. దానిపై శ్రీ ఏ. బి. వాజ్‌పాయ్ (జన), మాట్లాడుతూ చైనాతో పోరాటం సాగిందడానికి ఉద్దేశించి వచ్చిన ఆయుధాలను, పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ఉపయోగించకుండా చూడటమే ఆ మరతుల ఉద్దేశ్యమని అన్నారు.

పొరుగు దేశమైన కమ్యూనిస్టు చైనాను ఎదుర్కొనకుండా భారతదేశం బలహీనంగా ఉండేటందుకుగాను, మిత్ర దేశాలనుండి సహాయం పొందకుండా చేయాలని కమ్యూనిస్టుపార్టీ ప్రయత్నిస్తోందని శ్రీవాజ్‌పాయ్ ఆరోపించారు.

తటస్థ విధానం గురించి ప్రధాని శ్రీ నెహ్రూను బలపరచడంలో కమ్యూనిస్టు పార్టీ చిత్తశుద్ధిని శ్రీ వాజ్‌పాయ్ ప్రశ్నించారు. భారతదేశం సోవియట్ యూనియన్ శిబిరంలోకి చేరితే కమ్యూనిస్టులు సంతోషించరా అని ఆయన ప్రశ్నించారు.

శ్రీ గుప్త "యథాతథంగా వాళ్ళు హాయిగా నేవుంది తటస్థ విధానం కాస సాగితే నేను ఇంకా సంతోషపడతాను. వాజ్‌పాయ్ విదేశాంగ విధానాన్ని ఏడడుగుల గొయ్యి తీసి పాతేస్తే నేను మరింత సంతసిస్తాను."

కమ్యూనిస్టు చైనా బాహాటంగా దురాక్రమణ చేయడంవల్ల, భారతదేశం సైనిక సహాయం కోసం మిత్రదేశాల వద్దకు వెళ్ళవలసి వచ్చిందని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు. భారతదేశ భద్రతను భవిష్యత్తు కదలివేయాలని కమ్యూనిస్టుల ఉద్దేశ్యమా? భారతదేశానికి వాటిలేని సహాయాన్నంతటినీ ఇవ్వడానికి సోవియట్ యూనియన్ సిద్ధంగా వున్నదా? రష్యా, అమెరికా సైనిక సహాయం తీసుకోలేదా? తీసుకుంటే అమెరికా అనుచర దేశమైపోయిందా?

అంతకుముందు శ్రీ భూపేష్ గుప్త మాట్లాడుతూ, పాశ్చాత్య దేశాలు సరఫరా చేసే ఆయుధాలను ఉపయోగించే విధానాన్ని అమెరికా, బ్రిటన్ ప్రతినిధులు ఏ విధంగా పరిశీలిస్తారని ప్రశ్నించారు. సైనిక సహాయ ఒప్పందాలలో "రాజకీయ మరతులున్నాయని" తన అభిప్రాయమని ఆయన చెప్పారు. తనకు సరఫరా చేసే ఆయుధాలను భారతదేశానికి వ్యతిరేకంగా ఉపయోగించబోను అని మరతుకు పాకిస్తాన్ లొంగలేదని ఆయన పేర్కొన్నారు.

శ్రీ భూపేష్ గుప్త తన ప్రసంగాన్ని కొనసాగించుచూ భారతదేశం తన స్వాతంత్ర్యానికీ, ఆత్మ గౌరవానికీ భంగం కలుగకుండా ఏ దేశం నుండి అయినా వాణిజ్య ప్రాతిపదికపై ఆయుధాలను తెప్పించుకో వచ్చునన్నారు. ఇప్పుడున్న ఏర్పాటులవల్ల మన సైనిక వ్యవహారాలను అణచివేసి పరిపేందుకు అమెరికావారికి అవకాశం యివ్వడం జరుగుతున్నదన్నారు

చైనా తమ శత్రువు అని ప్రకటించే పక్షంలో యిప్పుడు జైలులోవున్న కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదల చేయగలరని పంజాబు ముఖ్య మంత్రి నిన్న చేసిన ప్రకటనను గురించి శ్రీ భూపేష్ గుప్త ప్రస్తావించి, "మన తిగా దా అంతా చైనా ప్రభుత్వంతో సరిసని, భారత దేశం చైనాకు శత్రువు కాదని" ప్రధానమంత్రి శ్రీ నెహ్రూయే మన దేశ ప్రజలందరికీ చెప్పినవిషయాన్ని పథవారికి జ్ఞప్తికి తెచ్చారు.

"పరల్డు మార్క్సిస్టురివ్యూ" పత్రిక యిటీవల ఒక వ్యాసంలో శ్రీ నెహ్రూను "అభివృద్ధి నిరోధకుడు"గా పేర్కొన్నదన్న పి యస్. పి సభ్యుని మాటలు నిజంకాదని శ్రీ భూపేష్ చెప్పారు ఆ పత్రిక పి ఆయన అవసరంగా పథలో నిందలు వేయడం తగదన్నారు

నెహ్రూను "అభివృద్ధి నిరోధకుడు"గా ఆ పత్రిక పేర్కొన్నమాట నిజమేనని పి. యస్. పి సభ్యుడు సవాలుచేయగా, శ్రీ భూపేష్ గుప్త అలాంటి మాటలు వున్నట్లయితే మాపెట్టమని కోరారు.

ఆ వ్యాసంలోని కొన్ని భాగాలను శ్రీ భూపేష్ గుప్త చదివి వినిపించారు. అందులో భారతదేశంలో కమ్యూనిస్టులను అరెస్టుచేయడాన్ని విమర్శించారని, "అలా అరెస్టుచేసి ప్రభుత్వం అభివృద్ధి నిరోధకులకు మాత్రమే సహకరిస్తున్నదని" ఆ వ్యాసంలోవున్న విషయాన్ని చదివి వినిపించారు.

కేంద్ర బడ్జెట్‌పై కాంగ్రెస్ సభ్యుల విమర్శలు

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీలో

న్యూఢిల్లీ, మార్చి 19

కేంద్ర బడ్జెట్‌లోని వివిధ పన్నులపై విమర్శల వరంపర యింకా సద్దుమణగలేదు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశంలో యీ రోజు యీ విమర్శలు వినిపించాయి

శ్రీ హరే కృష్ణ మెహతాబ్ అధ్యక్షత తన జరిగిన యీ రోజు సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ మొరార్జీ కూడా హాజరయ్యారు.

సభ్యుల విమర్శలను, సలహాలను దృష్టిలో వుంచుకొనే వ్యవహరిస్తామని, ఆయన సభ్యులకు హామీ ఇచ్చినట్లు తెలియవచ్చింది. అయితే ఆయన ఏమి చర్యలు తలపెట్టారో మాత్రం వివరించ లేదు.

అధికలాభాలపన్ను, నిర్బంధ పొదుపు పథకం, కిరసనాయిలు, వ్యవసాయ అవసరాలకు క్రూడాయిల్ వాడకంపై పన్ను మొదలయినవిషయాలను సభ్యులు ప్రస్తావించి వివిధ మార్పులను చేశారు. ధరల పరుపులో పెట్టడం, ఆదాయం పన్నుపై సర్ ఛార్జీ రేటు, వ్యవసాయ వుత్పత్తులకు సక్రమమైన ధరలకు హామీ యివ్వడం మొదలైన సమస్యలనుగూడా సభ్యులా సమావేశంలో ప్రస్తావించారు.

పరిపాలనా ఖర్చులు తగ్గించాలనీ ప్రజలపై పన్నులు విధించి వసూలు చేసిన ధనాన్ని పొదుపుగా వాడాలనీ, దుర్వినియోగం చేయరాదనీ పలువురు సభ్యులు కూడా చూపించారు.

శ్రీ మహావీర త్యాగి యీ సమావేశంలో సివిల్ పద్దులపై ఖర్చులు గత సంవత్సరం కంటే 166 కోట్ల రూపాయలవరకూ హెచ్చించినందుకు తీవ్రంగా నిరసించారు. ప్రణాళికా మండలి యంత్రాంగం తలబరువుగా వుందని విమర్శించారు.

ఉక్కు పరిశ్రమ రక్షణకోసం యేర్పడిన యిన్సూరెన్సుకనిధిలో 84 79 కోట్ల రూపాయలు నిలువ వున్నదనీ, ఆ నిధిని పన్ను చెల్లింపుదారుకు భారంకల్గించేటందుకు వినియోగించాలని శ్రీ త్యాగి సూచించారు.

నిర్బంధ పొదుపు పథకాలను ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా రూపొందించుకొనేటందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అవకాశమివ్వాలని ఆయన కోరారు.

శ్రీ పి. ఆర్. పటేల్, పది రూపాయలవరకు భూమిశిస్తు చెల్లిస్తున్నవారిని నిర్బంధ పొదుపునుండి మినహాయించాలని సూచించారు.

శ్రీ శీలభద్రయాజి, మరికొందరు మాత్రం బడ్జెట్టును బలపర్చుతూ ప్రసంగాలు చేశారు.

నాల్గుపాదాలా నడుస్తున్న న్యాయం!

హైదరాబాద్, మార్చి 20

కార్మికులకు న్యాయం కలగ చేయడంలో ప్రభుత్వం ఎటువంటి విధానాన్ని అవలంబించుకున్నదో వివరించే ఒక ఘటనను కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ కె. నాగయ్య నేడు శాసనసభలో తెలియచేశారు

శ్రీకాకుళంజిల్లాలో ఒక మోటారు డ్రయివరును డిస్మిస్ చేస్తే అతను లేబరు కోర్టుకు వెళ్ళగా ఉద్యోగం తిరిగి ఇవ్వాలని, వెనకటినుండి జీతంకూడా ఇవ్వాలని లేబర్ కోర్టు తీర్పు ఇచ్చింది

దానిపై బస్సు యజమాని పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు అప్పీలుచేయగా, లేబర్ కోర్టు తీర్పును ధృవపరచింది అటుతరువాత యజమాని లేబర్ అప్పిలెట్ ట్రిబ్యునల్‌కు, అక్కడా విఫలమయిన తరువాత హైకోర్టుకు అప్పీలు చేశాడు హైకోర్టు, ఫుల్ బెంచి కూడా కార్మికుల పక్షాన తీర్పు ఇచ్చింది.

డ్రయివరుకు రావలసిన మొత్తం రు. 4000లని ప్రభుత్వంఅందజాచేసింది ఈ మొత్తాన్ని బస్సు యజమాని దగ్గరనుండి వసూలు చేయాలని కలెక్టరుకు ఉత్తరువు చేసింది. అటుపైన ఈ ఫైలు పైన ఎంత జాప్యం జరిగిందంటే, యజమాని మేజస్ట్రేటు కోర్టుకు పోయి, డబ్బు చెల్లింపుకు కాలదోషం పట్టిందని నిర్ణయం తెచ్చుకున్నాడు!

1112 మందికి క్వార్టర్లు లేనివారి పట్టివేత

విజయవాడ, మార్చి 20

ఈ నెల 9వ తేదీనుండి విజయవాడ ఫీఫ్ టికెట్ యిన్‌స్పెక్టర్ ఆధ్వర్యాన ఒక వారంపాటు జరిగిన గాలింపులో మొత్తం 1,112 మంది టికెట్లు లేని ప్రయాణీకులను పట్టివేశారు వారిదగ్గర ఛార్జీల రూపంలోనూ, ఆక్రమాల రూపంలోనూ రు.7,936 ల వసూలుచేశారు.

నెహ్రూకు కమ్యూనిస్టుల అండ అవసరం లేదట!

యు. పి. ముఖ్యమంత్రి వైఖరి

లక్నో, మార్చి 20

"ప్రధానమంత్రి నెహ్రూను బలపరచే ప్రయత్నంలో మీరు మితిమీరకండి" అని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రభానుగుప్త నేడు విధానసభలో కమ్యూనిస్టు సభ్యులతో అన్నారు.

పోలీసుపద్దుపై చర్చకు సమాధానం ఇస్తూ ఆయన కమ్యూనిస్టులను ఉద్దేశించి ఇంకా అలా అన్నారు

"ప్రధానమంత్రి నెహ్రూను కమ్యూనిస్టులు బలపరచవలసిన అవసరమేమీ లేదు. తనను కాపాడుకోవడానికి కావలసినంత బలం ఆయనకున్నది"

ఒక కమ్యూనిస్టు సభ్యుడు: "ప్రధానమంత్రిని మీరు ఎలా కాపాడాలనో తెలుసుకుంటే, మేమూపని చేయనవసరం లేదు."

శ్రీ గుప్త ఇంకా ఇలా అన్నారు. "ప్రధానమంత్రి నెహ్రూ ప్రసంగాలు చేయకుండా కమ్యూనిస్టులు బలపర్చవలసిన అవసరమేమీ లేదు. తనను కాపాడుకోవడానికి కావలసినంత బలం ఆయనకున్నది"

ఒక కమ్యూనిస్టు సభ్యుడు: "ప్రధానమంత్రిని మీరు ఎలా కాపాడాలనో తెలుసుకుంటే, మేమూపని చేయనవసరం లేదు."

శ్రీ గుప్త ఇంకా ఇలా అన్నారు. "ప్రధానమంత్రి నెహ్రూ ప్రసంగాలు చేయకుండా కమ్యూనిస్టులు బలపర్చవలసిన అవసరమేమీ లేదు. తనను కాపాడుకోవడానికి కావలసినంత బలం ఆయనకున్నది"

నాగార్జున సాగర్‌కు మైసూరు ఎన్నడూ సమ్మతించలేదట

—మైసూరు మంత్రి ప్రకటన

బెంగుళూరు, మార్చి 20

నదీజలాల వివాదంపై తాత్కాలిక నిర్ణయాలను ఇవ్వవద్దని, వివాదపడుతున్న రాష్ట్రాలమధ్య అంతిమ నిర్ణయం చేయవలసినదిగా మైసూరు ప్రభుత్వం భారత ప్రభుత్వానికి స్పష్టపరచిందని మైసూరు శాసనసభలో పి డబ్ల్యు డి మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ అన్నారు.

రాష్ట్ర శాసనసభలో పి. డబ్ల్యు. డి. పద్దుపై రెండు రోజులుగా జరిగిన చర్చకు సమాధానంగా, కేంద్ర ప్రభుత్వం, మైసూరుకు న్యాయం కలిగించే నిర్ణయం చేస్తుందనే విశ్వాసం కలదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో నాగార్జునసాగర నిర్మాణానికి కేంద్రం అంగీకరించే టట్లయితే, కృష్ణానది గర్భానికి వెలుపలినుండి నీరు తెచ్చుకోవాలని, ఇందుకవసరమయిన నీటిని కృష్ణానది నుండి ఇవ్వడం మైసూరుకు సాధ్యంకాదని మైసూరు ప్రభుత్వం కేంద్రానికి స్పష్టంగా తెలియజేసింది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టును మైసూరు ప్రభుత్వం ఏనాడూ అంగీకరించలేదని శ్రీ పాటిల్ అన్నారు. ఈ ప్రాజెక్టుకు మైసూరు ప్రభుత్వం అంగీకరించినట్లయితే, శ్రీశైలం ప్రాజెక్టుకు వ్యతిరేకించేదికాదు.

కృష్ణానదీ జలాలను మొదటనీటి పారుదలకు వినియోగించాలని, అటుతరువాత విద్యుచ్ఛక్తికి వినియోగించాలని మైసూరు ప్రభుత్వం కోరుతున్నది. నీటి పారుదలప్రయోజనాలకు వెచ్చుతగల కుండానే మైసూరులో 50 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలుగుతున్నది. భారత ప్రభుత్వం దక్షిణ భారత గ్రిడ్‌లను, అఖిల భారత గ్రిడ్‌లను ఏర్పరచాలని ఆలోచించుతున్నది. మైసూరులోనిఉత్పత్తిరేటులో ఎక్కడికియిచ్చి తీసుకొనిపోవడ్డు కాని నీటిని ఒకచోటికి నుండి, దేశంలోని మరొకచోటికి తీసుకొని పోయేలులేదు. అని ఆయన అన్నారు.

చైనా - పాక్ సరిహద్దు ఒప్పందం

రష్యా అయిష్టత వ్యక్తం చేసిందని నెహ్రూ ప్రసంగం

బొంబాయి, మార్చి 20

చైనా - పాకిస్తాన్లు కుదుర్చుకున్న సరిహద్దు ఒప్పందానికి రష్యా అసంతృప్తి తెలియచ్చిందని ప్రధాని నెహ్రూ ఇక్కడ మహారాష్ట్ర శాసన సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

(శ్రీ నెహ్రూ ప్రసంగంలో తొలి విభాగాన్ని నిన్న ఇచ్చాము. మిగతాది నేడిస్తున్నాము. సం.)

భారతదేశ రక్షణ భారత ప్రజల బాధ్యత అన్నదానిని విస్మరించరాదని ప్రధానమంత్రి అన్నారు. ఇతరదేశాల నుండి సహాయం లభించకపోతే, అయినప్పటికి ఇది ప్రధానంగా భారతప్రజల బాధ్యత. విదేశీ సహాయం దేశప్రజల ఆత్మగౌరవాన్ని చిన్నబుచ్చితే, అది ఈ దేశాన్ని బలహీన పరచివేస్తుంది ప్రజలతమపై తామాధారపడదమన్న భావనే అనిచిన్నా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. దానిని ఏనాడూ తక్కువ పరచకూడదు.

భారత-చైనాలు రెండు కూడా ప్రాచీన సాంస్కృతికల దేశాలు. తాను స్వయంగా ఇంతకు పూర్వం చైనా నాగరికతను ప్రశంసించానని శ్రీ నెహ్రూ అన్నారు భారత, చైనాల మధ్య ఏర్పడ్డ వివాదం ఆసియా చరిత్రపై తప్పక ప్రతిఫలించగలదని ఆయన పునఃపరిచారు.

భారతదేశం పై చైనా దాడి చేయడంలో, ప్రపంచ సమస్యలపట్ల చైనా తన్న సిద్ధాంత అవగాహన దోళ్ళకు మరుగుతుంది చైనాలో కమ్యూనిస్టుప్రభుత్వం ఏర్పడినతరువాత సాంకేతిక సహాయంతో తమదేశాన్ని గట్టిగా అభివృద్ధిపరచుకోవాలని వారు కాంక్షించేశారు. కాని, గత రెండు మూడు సంవత్సరాలుగా వారికి అనేక కష్టనష్టాలు ఎదురయ్యాయి. ఈ కష్టాలతోడ ప్రాకృతిక అవాంతరాలు వచ్చిపడ్డాయి. తాము ఆశించినట్లు తమ దేశం త్వరితంగా అభివృద్ధి చెందడంలేదని చైనా ప్రజలు తెలుసుకున్నారు

ఈ పరిస్థితులలో చైనానుండి సోవియట్ యూనియన్ తన సాంకేతిక నిపుణులను వేలాదిగా ఉపసంహరించుకున్నది. చైనాలోని ఫ్యాక్టరీల నిర్మాణంలో వీరు సహకరిస్తూనే వుండేవారు. చైనా - రష్యాలమధ్య విభేదాలు తలెత్తాయి. రష్యా సాంకేతిక నిపుణులను వెనక్కి పిలిపించుకోవడంతో చైనాలోని అనేక ఫ్యాక్టరీలు పని చేయడం ఆగిపోయాయి చైనా పరిస్థితులు గడ్డుగా తయారయ్యాయి అని శ్రీ నెహ్రూ అన్నారు.

భారతదేశంపట్ల కూడా చైనాకు కొంత అసంతృప్తి కలిగింది ఇందుకు ఒక కారణం టిబెట్ పట్ల భారతదేశం తీసుకున్న వైఖరి భారతదేశాన్ని బలహీన పరచి, ఆసియా నాయకత్వం సంపాదించుకోవాలన్నది మరో కారణం

చైనా, సోవియట్ యూనియన్‌లకు మధ్య వైరుధ్యం పెరగడానికి ఇంకా అన్ని కారణాలు వున్నాయని శ్రీ నెహ్రూ అన్నారు. తటస్థ దేశాలకు సహాయపడే విధానాన్ని సోవియట్ రష్యాచే మార్చించాలని చైనా వాంఛిస్తున్నది అని ప్రధానమంత్రి తెలియచేశారు.

మనశేర్వడ్డ ప్రమాదాన్ని ఎదుర్కొనడంలో మన మనసులో, దుమదించినవలకు తావు ఇవ్వకూడదని మనదేశాన్ని అభివృద్ధిచేసుకొనే కృషి కొనసాగించడంలో మన మనసులను స్వచ్ఛంగా వుంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శాసనసభలో సభ్యులు ఏ భావంతో చైనా మ్యాపును చదువుని కేరళ ముఖ్యమంత్రి శంకర్ నేడు ప్రకటించారు.

న్యూస్‌ప్రింట్ కొరత ఇంతలో తీరదట

శ్రీ మనుభాయ్‌షా ప్రకటన

ఎర్నాకులం, మార్చి 19

దేశంలో ఏర్పడిన న్యూస్ ప్రింట్ కొరత తీరే మార్గం ఇంతలో ఏమీలేదని అంతర్రాష్ట్రీయ వాణిజ్య మంత్రి శ్రీ మనుభాయ్‌షా నేడిక్కడ చెప్పారు.

మళయాళ దినపత్రిక "మాతృభూమి" కార్యాలయంలో మంత్రి గౌరవార్థం విందు ఏర్పాటు జేశారు. ఆ విందులో శ్రీ షా ప్రసంగిస్తూ, న్యూస్ ప్రింట్ దిగుమతి, భారతదేశ ఎగుమతి వ్యాపారంతో ముడిపెట్టామని, ఎగుమతి వ్యాపారం అభివృద్ధి చెందిన కొద్దీ న్యూస్ ప్రింట్ దిగుమతికి నిలుగలుగుతుందని చెప్పారు.

న్యూస్‌ప్రింట్ కొరత తీర్చేటందుకు ఈ విధమైన పరిష్కారమార్గాన్ని ప్రభుత్వం ఆలోచిస్తోందని ఆయన చెప్పారు.

ఉత్తర సరిహద్దులో చైనా సేనల మోహరింపు

న్యూఢిల్లీ, మార్చి 20

భారత భూభాగంనుండి చైనా సేనల ఉపసంహరణ తిరిగి భారత - చైనా సరిహద్దు పొడవునా చైనా తన సేనలను మోహరిస్తున్నట్లు అధికారయుతంగా వార్తలు వస్తున్నాయి.

ఇదివరకు ఉన్నవారి స్థానంలో కొత్త వారిని గాని, లేక మరికొంతమంది కొత్త సైనికులకు గాని సరిహద్దు పొడవునా ఉంచుతున్నట్లు ఈ వార్తలు తెలుపుతున్నారు.

ఈ మోహరింపు గమనింపదగ్గ విషయమని ఇక్కడ కొన్ని వర్గాలవారు అంటున్నారు.

24 గంటలలో చైనాసైన్యాలుభారత భూభాగంలోకి చొచ్చుకు రావడానికి వీలుగా టిబెట్టులో రోడ్లు నిర్మించటం జరిగింది.

చైనా - పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం పై పంతాలు పూర్తయినవెంటనుండి భారతదేశంపట్ల చైనా ధోరణి కఠినంగా ఉంటున్నట్లు ఈ వర్గాలవారు అంటున్నారు.

రాజ్యసభ సమావేశం వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 20

కేంద్రపాలిత ప్రాంతాల బిల్లుకు సంబంధించిన తీర్మానం ఆమోదించిన అనంతరం నేడు రాజ్యసభ నిరవధికంగా వాయిదా పడింది. ఈ తీర్మానాన్ని లోక్ సభ యిదివరకే ఆమోదించింది.

విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ

నాల్గవ ప్రణాళికలో ఏర్పాటు: పరిశ్రమలమంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 20

నాల్గవ ప్రణాళికలో విశాఖపట్నంలో సు 120 కోట్ల ఖర్చు అంచనాతో ఏటా 25 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తిచేయగల ఉక్కు ఫ్యాక్టరీ స్థాపించే ప్రతిపాదన కలదని పరిశ్రమల మంత్రి డా॥ యం యస్. లక్ష్మీనరసయ్య నేడు ప్రదేశ్ శాసనసభలో పరిశ్రమల పద్దుపై జరిగిన చర్చకు జవాబు చెబుతూ చెప్పారు

ఆల్విన్ మోటర్ ఫ్యాక్టరీకి పెట్టుబడిలో రాష్ట్ర ప్రభుత్వానికి 49 శాతం వాటాలున్నా, ఆ ఫ్యాక్టరీకి ప్రభుత్వం నియమించిన మేనేజింగ్ డైరెక్టరునేనని, కాగా 51శాతం ప్రభుత్వ వాటాలున్నా ఆ జాంజాహీ మిల్లుకు మాత్రం ప్రభుత్వం నియమించిన వ్యక్తి మేనేజింగ్ డైరెక్టరుగా వున్నారని, ప్రభుత్వం ఈ మిల్లుకు పెద్ద మొత్తం అప్పులు పెట్టడమే అందుకు కారణమని ఆయన తెలియజేశారు.

ప్రాగాటూల్స్ ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వానికి స్వాధీనం చేసిన విమ్మట అక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఆశించిన మేరకు ఉత్పత్తి జరగలేదని ఆయన అన్నారు. ఆ ఫ్యాక్టరీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం మూలధనపెట్టి 800 ఎకరాల భూమిని ఇచ్చిందని, అయితే కూటిపల్లి వద్ద భూమి తమకు కావాలని ఫ్యాక్టరీ కోరిందని చెప్పారు. ప్రాగా ఫ్యాక్టరీలో 20 మంది కార్మికులను రిట్రెంచి చేసిన విషయం వాస్తవమేనని, అయితే వారిలో అనేకమందికి ఇతరత్రా పనులు చూపించామని ఆయన అన్నారు.

లక్ష, మధ్యరకం పరిశ్రమలవల్ల నిరుద్యోగ సమస్య ఎక్కువగా పరిష్కరించబడుతుందని, అంచేత ఈపరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం కేంద్రీకరించి కృషి చేస్తుందన్నారు.

పై చెప్పబడిన తుంగభద్ర చేయబడ్డ 18 జెట్టీలలో త్వరలో ఏర్పాటు చేయబడతాయని తాము ఆశిస్తున్నామన్నారు.

రాజధానిలో నిరుద్యోగ సమస్య నివారణకు కేటాయించబడ్డ నిధులుంచి వృత్తి లోల్పోయిన స్వర్ణకారులకు రు 2½ లక్షలు పరిహారం చేయబడుతుందన్నారు.

ప్రభుత్వ ముద్రణాలయంలో ఉద్యోగుల అవసరాలకుమించి ఉన్న విషయం యథార్థమన్నారు

చేనేత కార్మికులకు నెలకు ఆదాయం రు 40 లు మాత్రమేనని, మరమగ్గాలు ఉపయోగించేవారి ఆదాయం నెలకు రు 100 నుంచి రు 120 దాకా ఉంటుందని, అంచేత చేనేత పరిశ్రమలో క్రమేపీ దళారీలు గా మరమగ్గాలు ప్రవేశపెట్టబడుతాయని పరిశ్రమల మంత్రి పేర్కొన్నారు.

పరిశ్రమల మంత్రి ప్రసంగం పూర్తి కాగానే, శ్రీ సర్వసత్యనారాయణ (కం. ప్ర. సం) లేచి, ప్రాగాటూల్స్ ఫ్యాక్టరీలో గుర్తించబడిన కార్మిక సంఘంతో సంప్రతించిన మీదట తిరిగి రెంచిమెంటు చేయబడినట్లు మంత్రి పేర్కొనటం సరికాదని అభ్యంతరం చెప్పారు.

మరమగ్గాల సమస్యపై ప్రభుత్వం ఇంకా ఏ నిర్ణయానికీ రాలేదని పరిశ్రమల మంత్రి, శ్రీ జాగర్లమూడి లక్ష్మీనారాయణ చౌదరి (కం. ప్ర. సం.) ప్రశ్నకు జవాబు చెప్పారు.

చేనేత కార్మికుల జీవనోపాధికి తగు దర్యాప్తు తీసుకోవడంకు శ్రీయుతులు సర్వశ్రీ వేమన్న, సత్యనారాయణ, తవనం చెంచయ్యలు (కం. ప్ర. స) కోత తీర్మానం ప్రతిపాదించగా అది 82-94 వోట్లు తేడాతో వీగిపోయింది.

పరిశ్రమలకు చాలీ చాలని పారుకు కేటాయించుటకు శ్రీ నారాయణ (కం. ప్ర. సం) కోత తీర్మానం 83-96 వోట్లు తేడాతో వీగిపోయింది.

పిమ్మట పద్దు ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

రష్యా నౌకపై క్యూబా విద్రోహుల కాల్పులు

క్యూబాతీరంవద్ద జరిగిన ఈ ఘాతుకానికి బాధ్యత అమెరికాదేనని క్యూబా ప్రకటన

హవానా, మార్చి 20

ఒక సోవియట్ నౌక క్యూబాతీరంవెంట సరకులను దింపుతూఉండగా, క్యూబా విద్రోహులు కొన్ని నౌకలలో ఆ సరిహద్దుకు వచ్చి, ఆ నౌకపై ఫిరంగులు పేల్చి, పోయారు.

ఈ విద్రోహులు అమెరికా భూభాగంవైపునుండే, పోర్టోరికో వైపునుండి వచ్చారని క్యూబా అధికారులు తెలిపారు.

ఈ ఘాతుకానికి పూర్తి బాధ్యత అమెరికాదే అని తాము పరిగణిస్తున్నామని క్యూబా సైనిక శాఖవారు ప్రకటించారు.

ఆ నౌకపైకి కాల్పులు జరిపి, సోవియట్ నావికులకు ప్రాణాపాయకర పరిస్థితులు కల్పించినందుకూ, ఈ సంఘటనవల్ల కలుగగల పరిణామాలకూ అమెరికాదే పూర్తి బాధ్యత అని అన్నారు స్వాగతం చెప్పారు

సహారాలో ఫ్రెంచి అణ్వాస్త్ర పరీక్ష ఆల్జీరియా అధికారానికి భంగకరమని బెన్ బెల్లా

ఆల్జీర్స్, మార్చి 20

ఆల్జీరియా, ఫ్రాన్సుదేశాల మధ్య ఏడాది క్రితం కుదిరిన శాంతి ఒడంబడికను మార్చాలనీ, ఆల్జీరియా భూభాగమయిన సహారా ఎడారిలో అణ్వాయుధ పరీక్షలను ఇక మానుకోవాలనీ, ప్రధాని బెన్‌బెల్లా నేడు ఫ్రెంచి ప్రభుత్వాన్ని కోరారు

సహారాఎడారిలో ఫ్రాన్సు జరిపిన అణ్వాయుధ పరీక్షనుగురించి ఆల్జీరియా శాసనసభలో ప్రసంగిస్తూ బెన్ బెల్లా తమ డిమాండుచేశారు. హైడ్రోజన్ బాంబును పేల్చడానికి ఉపయోగించే సాధనం (డిటోనేటర్) పరీక్షనుఫ్రెంచిప్రభుత్వం సోమవారంనాడు సహారాఎడారిలో జరిపిందని బెన్ బెల్లా తన ప్రసంగంలో తెలిపారు. ఫ్రాన్సుకి అయిదేళ్లవరకు సహారాఎడారిలో అణ్వాయుధ పరీక్షా స్థావరాల సౌకర్యం కలిగిస్తూ ఎవియాన్ ఒడంబడికలో ఉన్న అంశాలు, ఆల్జీరియా స్వాతంత్ర్యానికి విరుద్ధమైనవని ఆయన విస్పష్టంగా తెలిపారు. ఆ అంశాలను సవరించేందుకు సంప్రతింపులు ప్రారంభం కావాలన్నారు.

సోమవారంనాడు ఫ్రాన్సు పరీక్షించిన అణ్వాస్త్రం, రెండవ ప్రపంచ యుద్ధం సందర్భంలో అమెరికావారు హిరోషిమా నగరంపై ప్రయోగించిన అణుబాంబుతో సమానశక్తిగలదని ఆయన తెలిపారు. దీనివల్ల కలిగిన అణుధూళి ప్రసారం ఆల్జీరియా నగరవాసులకు హాని కలిగించవచ్చునని ఆయన అన్నారు.

ఈ పరీక్షను మూడుగోపులపిందిగా ఆల్జీరియా ప్రభుత్వం ఆఫ్రో ఏషియన్ సంస్థలలో కూడా ఫ్రెంచి ప్రభుత్వాన్ని కోరింది.

"ఫ్రెంచివారు సహారాలో ఈ అణ్వాయుధ పరీక్షను జరపడం ఆల్జీరియా స్వాతంత్ర్యానికి ఒక దెబ్బ" అని బెన్ బెల్లా అన్నారు. ఈ సమస్యను గురించి ప్రశాంతంగా ఆలోచించవలసిందిగా పక్షాలను కోరారు.

మాచర్ల - నెల్లూరు రైలు మార్గం

హైదరాబాద్, మార్చి 21

నెల్లూరు మాచర్లలమధ్య కొత్తగా రైల్వే లైను వేస్తే, యెంతవరకు ప్రయోజనకరంగావుంటుందో అనే విషయం రైల్వే అధికారులు ప్రాథమిక పరిశీలనలు జరుపుతున్నారని నేడు శాసనసభలో కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ యస్. మోహన్‌రావు అడిగిన ఒక ప్రశ్నకు, మంత్రి శ్రీ మోర్ అహ్మద్ అలీఖాన్ సమాధానం ఇచ్చారు.

నెహ్రూ ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

శ్రీ నెహ్రూ సమయం చేశారు.

భారతదేశాన్ని ఆపత్సమయంలో ఆదుకొన్న అన్ని దేశాలకూ నెహ్రూ ధన్యవాదాలర్పించారు.

బడ్జెట్‌కు సమర్థన

కొత్త బడ్జెట్ గురించి శ్రీ నెహ్రూ ప్రస్తావిస్తూ యీవిధంగా సమర్థించారు. రక్షణ భారాన్ని చేబట్టే కృతనిశ్చయాన్ని బడ్జెట్ ప్రతిబింబిస్తుంది ప్రస్తుత బడ్జెట్ భారతదేశ దృఢ సంకల్పాన్ని విదేశాలవారికి చాటుతోంది

రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న దేశాలు, తమ ప్రజలపై పన్నులేవిధంగా విధించాయో, బడ్జెట్టును విమర్శించేవారొక్కసారి పరిశీలించండి. ఈ బడ్జెట్టు పేద ప్రజలపై ఎక్కువ భారాన్ని మోపింది నిజమే. కాని భారతదేశం ఇప్పుడెదుర్కొంటూన్న పరిస్థితిలో అది అనివార్యం.

భారతదేశం అనుసరించే వ్యూహం ద్విముఖమైంది. రక్షణశక్తులను బలపర్తిరం చేయడమూ, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో అభివృద్ధి - రెంటినీ ఒకేసారి కొనసాగించడం.

ఇటీవల అంతర్జాతీయ ఘటనలను గురించి శ్రీ నెహ్రూ ప్రస్తావిస్తూ, ప్రస్తుత చైనా - సోవియట్ వివాదం ఫలితంయొక్క ప్రభావంప్రపం

ఆఫ్రికా రాజ్యాల్లో ఉపరాష్ట్రపతి పర్యటన

ఈ నెల 24 వ తేదీనుండి

న్యూఢిల్లీ, మార్చి 20

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఆఫ్రికా రాజ్యాలైన ఇథియోపియా, సూడాన్, విక్ట్ అరబ్బు రిపబ్లిక్‌లలో పదిహేనురోజులపాటు పర్యటించి రావడానికని మార్చి 24 వ తేదీన ఇక్కడ నుండి బయలుదేరి వెళుతున్నారు.

ఉపరాష్ట్రపతిగా విదేశాల్లో సుహృద్భావ పర్యటన జరపడం డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఇదే మొదటి పర్యాయం.

డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఏప్రిల్ 12 వ తేదీకి తిరిగి ఢిల్లీకి చేరుకొంటారు.

అమెరికాలో శ్రీ పట్నాయక్ సంప్రతింపులు

వాషింగ్టన్, మార్చి 20

పరిహార్దు విషయమై వైశాఖాతో వచ్చిన తగాదాపై పట్నాయక్, భారతదేశరక్షణ అవసరాలను గురించి, ఒరిస్సా ముఖ్యమంత్రి బిజయానంద్ పట్నాయక్, భారత ప్రభుత్వం తరపున ప్రస్తుతం వాషింగ్టన్‌లో జరుపుకొన్న సంప్రతింపులు సంతృప్తికరంగా సాగుతున్నాయని తెలుస్తూంది.

ఒరిస్సా రాష్ట్రంలోని అభివృద్ధి పథకాలకు కావలసిన సాయపడగలిగినదుగా సంప్రతింపుల కోసం అమెరికా వచ్చిన ఈయన, పరిహార్దు ప్రాంతాలకు సప్లయిల రవాణా సాధనాల కొనుగోలును గురించి కూడా సంప్రతింపులు జరుపుకున్నారు.

తమ పరిహార్దులను కాపాడుకోవాలనే భారత ప్రజల దీక్షను ఆయన అమెరికా ప్రజలకు వివరిస్తున్నారు.

రక్షణ వ్యయాన్ని రెండింతలు పెంచిన ప్రస్తుత "భయంకర బడ్జెట్" ఈ దీక్షకొక నిదర్శనమని, "బ్యాటిమోర్ సన్" అనే పత్రికకు ఇంటర్వ్యూలో ఆయన అన్నారు.

ఉత్తర, తూర్పు పరిహార్దుల పొడుగునా చైనావారు తమ సేనలను నిస్తరిస్తున్నారనీ, వారికి పైచేయి కదలు కాలమని ఆయన అన్నారు.

మెండరు నోటీసు

కృష్ణాజిల్లా, గుడివాడతాలూకా, పెదముద్దాలి పంచాయతీ ఎక్జిక్యూటివ్ ఆఫీసరువారి వలనగాని, వారిచే అధికారము యివ్వబడినవారివలనగాని, ఈ క్రింద వుదహరించబడిన రోడ్లు పనులు, రేపు మరమ్మతులు చేయుటకు గాను పిలువబడిన మెండర్లు ది 4-4-1963 వ తేదీ సాయంత్రము 8 గంటలవరకు తీసుకొనబడును. పదవ మెండర్లు మెండరుదార్ల సమక్షము ది 4-4-1963 వ తేదీ సాయంత్రము 4 గంటలకు తెరువబడును. మెండరు షరతులు యితర వివరములు పంచాయతీ ఆఫీసు పనివేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

పనియొక్క వివరం.	ఎస్టిమేటు మొత్తం.	మెండరు ధరావతు.
1. రబ్బీషు రోడ్డు చేయుట ఎస్టిమేట్లు 6 (ఆరు) మొత్తం విలువ	రు. 6110/-	రు. 310/-
2. కంకరరోడ్డు చేయుట ఎస్టిమేటు 1 మొత్తం విలువ.	3050/-	155/-
3. తూర్పు చెరువు పశువులకేపు మరమ్మతులు ఎస్టిమేటు 1 మొత్తం విలువ.	750/-	40/-

ఎమ్ భాస్కరరావు,
ఎక్జిక్యూటివ్ ఆఫీసరు ఇన్‌ఛార్జి,
పెదముద్దాలి పంచాయతీ, 20-3-63.

ప్రెంచి ఆహార పరిశ్రమలపై అమెరికన్ డాలర్ దాడి

పారిస్, మార్చి 20

ఫ్రెంచి వ్యవసాయదారులు డిగోల్ ప్రభుత్వం వద్దకు రాయబారం వెళ్ళి, డాలర్ దాడిని అరికట్టకలసిందిగా తమ సారంభంలో మొరపెట్టుకున్నారు. ఫ్రాన్స్ ఆహార పరిశ్రమల్లోకి అమెరికన్ డాలర్ పెట్టుబడులు దిగుమతి అవుతున్నాయనీ, కొలది గుత్త వ్యాపార సంస్థల చేతుల్లోకి ఆహార పరిశ్రమ పోతే, రైతులు పండించే ముడిపదార్థాల ధరలు వారి దయా ధర్మ భిక్షలపై ఆధారపడతాయనీ గోలపెట్టారు.

ఫ్రెంచి ఆహార పరిశ్రమంతా చిన్న మధ్యతరగతి పెట్టుబడిదారుల చేతుల్లో వుండి సంవత్సరానికి మొత్తం 900 కోట్ల డాలర్ల వ్యాపారం జరుగుతుంది. దీనా 2 కోట్ల వ్యాపారం చేసే కంపెనీలు ఇరవైకంటే ఎక్కువలేవు. జామ్ తయారుచేసే కంపెనీలు 192 వుంటే అందులో 118 లో ఒక్కొక్కదాన్లో 20 మందికి లోపుగా మాత్రమే కార్మికులున్నారు. మాంసం వంటకాలు తయారుచేసే 1046 కంపెనీల్లో 951 సంస్థలుకూడ అలాంటి చిన్నవే. జున్ను తయారుచేసే కంపెనీలు 2700 వున్నాయంటే ఫ్రాన్సులో ఆహార పరిశ్రమలు ఎంత చిన్నవిగా వున్నాయో బోధపడుతుంది.

ఆహారపదార్థాలు తయారుచేయడంలో ఫ్రెంచివారు శేర్వరులే. ఆవిషయంలో అమెరికా నుంచి వారు నేర్చుకోవలసిన ఏమీ లేదు. ఐతే ఫ్రాన్సులోవలే చిన్నకంపెనీల చేతుల్లో కాక అమెరికాలో ఆహారపరిశ్రమ కందలకొలది కోట్లడాలర్లు పెట్టుబడిగల గుత్తవ్యాపార సంస్థలచేతుల్లో వుంది. ఉదాహరణకు జనరల్ ఫుడ్స్ అండ్ లిప్టీ వంటి ఆహారపదార్థాల కార్పొరేషన్ సంవత్సరానికి 20 లక్షల డాలర్లు (కోటి రూపాయలు సుమారు) ప్రచారానికి అడ్వర్టయిజుమెంట్లు వగైరాకు ఖర్చు పెడుతుంది. అమెరికన్ డాలర్ల దాడి ప్రారంభమైతే అలాంటి పెద్ద గుత్త వ్యాపారసంస్థలు కాలుగైదు కొలది సంవత్సరాల్లో ఫ్రెంచి ఆహారపదార్థాల పరిశ్రమలన్నిటినీ గుటకాయస్వాహా చేస్తాయి.

ఉదాహరణకు అమెరికన్ కంపెనీల ప్రచార ఉధృతం ఎలా వుంటుందంటే ప్రతివాళ్లూ ఈ గుత్తకంపెనీలస్థాపించే వేలకొలదీ స్టోర్సులోనే ప్రతివాళ్లు కొనుక్కోవడం తప్పనిసరవుతుంది. చిన్న కంపెనీలు పోటీకి నిలబడలేక దివాళా తీయక తప్పదు.

అంతేకాదు. అమెరికన్ గుత్తవ్యాపార సంస్థల ప్రాబల్యం ఫ్రెంచి ఆహార పరిశ్రమలపై పెరిగిన తరువాత రైతులు పండించే ధాన్యాదులు, పళ్ళు వగైరా సరకులన్నిటి ధరలను తమ కిష్టమొచ్చినట్లు నిర్ణయించుతాయి. గుత్తసంస్థలు నిర్ణయించిన తక్కువ ధరలకు అమ్మడం మినహా రైతులకు మరోగత్యంతరం వుండదు. అందుచేతనే అమెరికన్ డాలర్ దాడిని అరికట్టవలసిందిగా మొరపెట్టుకోడానికి ఫ్రెంచి రైతులు ప్రధాన మంత్రికద్దకు రాయబారం వెళ్ళారు.

డిగోల్ ప్రభుత్వం డాలర్ దాడిని అరికడుతుందా? లేక అమెరికన్ సామ్రాజ్యవాదుల ఒత్తిడికి లొంగుతుందా? అన్న విషయం తేలవలసివుంది.

విద్యా సెస్సును గురించి పరిశీలిస్తున్న రాష్ట్రాలు

న్యూఢిల్లీ, మార్చి 20

విద్యాసెస్సును విధించాలని కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనను, రాజస్థాన్, మైసూరు, కేరళ, పంజాబు, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, రాష్ట్రాలు పరిశీలిస్తున్నట్లుగా నేడు లోక్‌సభలో డిప్యూటీ ఆరోగ్యమంత్రి శ్రీమతి సౌందరం రామచంద్రన్ చెప్పారు.

తపాలాశాఖలో 12 లక్షల పైచిలుకు నష్టం

న్యూఢిల్లీ, మార్చి 19

1961-62 సంవత్సరంలో బకాయిలూ చెల్లించని కారణంగా తంతి-తపాలాశాఖలో నష్టపోయిన ప్రజాధనం రు. 12 లక్షల 11 వేలని, తంతి-తపాలాశాఖ ఆడిట్ నివేదికవలన వెల్లడైంది. ఇంత పెద్దనష్టం ఇంతవరకెన్నడూ రాలేదు. ఈ ఆడిట్ నివేదికను నేడు లోక్‌సభకు నివేదించారు.

1132 బకాయిల కేసులున్నాయనీ, వీటిల్లో 58 శాతం మేర నష్టాలకు గతంలో వలెనే తంతి-తపాలాశాఖ సిబ్బందే కారణమనీ ఆ నివేదిక పేర్కొన్నది. నివేదిక తయారయ్యేవరకూ, 1962 సెప్టెంబరువరకూ 312 కేసుల్లో జరిగిన మోసాలకు కారకులెవరో తెలుసుకోవడం సాధ్యపడలేదనీ, ఆ నష్టం విలువ రు 2 లక్షల 77 వేలని నివేదిక తెలియజేసింది.

1960-61 సంవత్సరానికీ, అంతకు ముందు సంవత్సరాలకూ సంబంధించిన కేసులు 591 ఉన్నాయి. అందుకు కొంతమందిపై డిపార్టుమెంటు విచారణ సాగుతోంది; 141 కేసుల్లో అందుకు బాధ్యులెవరో తేలలేదని (1962 ఆక్టోబరువాటికి) ఆ నివేదిక పేర్కొన్నది.

సేవింగ్సు బ్యాంకు నిధులను ప్రభుత్వ ఖాతాలో జమకట్టని మోసపు పద్ధతిని తగ్గించేటందుకు, సేవింగ్సు బ్యాంకు డిపాజిట్లకు రశీదులిచ్చే సమస్యను తంతి తపాలాశాఖ పరిశీలించింది. మొదటగా, ఆ పద్ధతిని కొన్ని పోస్టాఫీసుల్లో ప్రయత్నించి చూడడానికి నిర్ణయం జరిగింది. దీనినిగురించి తంతితపాలాశాఖ ఒక ఖచ్చితమైన విధానాన్ని తయారు చేయలేదు.

భారత్‌ని పాక్ కౌగిలిలోకి నెట్టాలని హారిమన్ ఉబలాటం

న్యూయార్క్, మార్చి 20

"భారత, పాకిస్తాన్ దేశాలు రెండూ కనుక పరస్పరం సహకరించుకో గలిగితే కమ్యూనిస్టులవల్ల కలిగే ఎటువంటి ప్రమాదాన్నయినా అవి తిప్పికొట్ట గలవ"ని అమెరికా విదేశాంగశాఖ దూత ప్రాచ్య వ్యవహారాల కార్యదర్శి అవెరెల్ హారిమన్, శిడోకా ప్రసంగంలో అన్నారు. భారత దేశాన్ని అవమానపరచాలని వైశా అనుకున్నదని ఆయన అన్నారు.

"భారత, పాకిస్తాన్ దేశాలు కనుక తమ విభేదాలను పరిష్కరించుకోగలితే, ఆ రెండుదేశాల భద్రత ఎంతగానో బలపడగలదని చేయగ ఇదివరకే చెప్పాయి. అంటే, కాశ్మీర్ సమస్య పై అంగీకారం కుదుర్చు కోవాలన్న మాట"అని ఆయన అన్నారు.

ప్రకటన

గ్రామపంచాయతీ కార్యాలయం, కంకటపాలెం.

ఈ దిగువ పనులకుగాను 28-3-63 వ తేదీ సాయంత్రం 2 గంటలలోగా యీ దిగువ సంతకదారునికాగాని, వారిచే అనుమతి పొందినవారికాగాని మెండర్లు తీసుకొనబడును. ప్రతి మెండరుదారు షెడ్యూలులో చూపిన ప్రకారము డిపాజిట్టుతో మెండరు పెట్టుకొనవలెను. డిపాజిట్టులేని మెండర్లు అంగీకరించబడవు. అదేరోజు సాయంత్రం 4 గంటలకు మెండర్లు పరిశీలించబడును. ఎస్టిమేటు వివరములు పంచాయతీ కార్యాలయములో తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

క్రమ సంఖ్య	పని వివరం.	ఎస్టిమేటు మొత్తం రూ.	డిపాజిట్ రూ.
1.	బత్తుల వీరప్ప రోడ్డుకు మెటల్ వేయుట	4,500	225
2	ఇర్రి రోడ్డుకు మెటల్ వేయుట	6,000	300
3.	కొత్త గొల్లపాలెం రోడ్డు రెన్యూవల్	2,200	110
4.	ముస్లిమ్ బజారు రెన్యూవల్	1,200	60
5.	పాత గొల్లపాలెం రేడియో రూమ్‌కు ఫెన్సింగ్, మరియు, మట్టితో లెవెల్ చేయుట	600	30
6.	కాలా, కాపుమంచిరోడ్డుకు తారు, సిమెంట్ వేయుట	10,000	500
7.	అప్రూచ్ రోడ్డుకు తారు, సిమెంట్ వేయుట	10,000	500
8.	దేవాలయం రోడ్డు, (2) కాపుమంచి పెంటరు రోడ్డు, (3) డొంక రోడ్డు, (4) పి. యం. రోడ్డుకు తారు, సిమెంట్ వేయుట	10,000	500

(సం.) పి. శ్రీనివాసరావు, ఎక్జిక్యూటివ్ ఆఫీసరు,
కంకటపాలెం గ్రామ పంచాయతీ, 20-3-63.

విజయవంతముగా నడచుచున్న గొప్ప తెలుగు చిత్రం

విజయవాడ: శ్రీ సరస్వతి పిక్చర్‌ప్యాలెస్ ... గుంటూరు: హరిహరమహల్
నెల్లూరు: న్యూటాకీ పిక్చర్‌ప్యాలెస్ ... రాజమండ్రి: శ్రీకృష్ణాపిక్చర్‌ప్యాలెస్
తణికెళ: ప్యాలెస్‌టాకీస్ ... విజయనగరం: ప్రభాత్ టాకీస్

డిస్ట్రిబ్యూటర్సు:
ఆంధ్ర: ప్రీమియర్ ఫిలింస్. సీడెడ్: వెంకటేశ్వర ఫిలింస్. నైజాం: ఉషా ఫిలింస్.

రేడియో

శనివారం, మార్చి 23
శక 1885, చైత్ర 2

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-45 భక్తి రంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం; 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె. వా; 7-15 కేటి విశేషం; 7-20 సంగీతశిక్షణ; 7-30 వాద్యబృందం; 8-00 ఆం వా; 8-15 జీవభక్తి గీతాలు; 8-30 సుశీంధారామన్, శకుంతలారామన్; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 వనితావాణి; 1-30 భారతదేశం-వైవాభూతిం (రూపకం); 1-40 హిం; వా, 1-50 తె. వా; 2-00 బొమ్మరిల్లు. 3-00 సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 జీవరక్షణ: మనకర్తవ్యం (ప్రసంగం); 7-40 విశాఖ సంగీతం; 7-45 అభిజ్ఞుల అభిప్రాయం; 8-00 ఫిల్మ్ సంగీతం; 8-15 ఉభయకుశలోపరి, 8-30 ఆంగ్లమున; 8-40 లలితసంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఆంగ్లమున; 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం, 11-05 సమాప్తి.

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాత్; 6-45 భక్తి రంజని; 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె. వా; 7-15 ప్రస్తుతాంశం, 7-20 సంగీతశిక్షణ; 7-30 బృందగానం, 7-35 జీవభక్తి పాటలు (హిందీ); 7-45 రాష్ట్రీయగాన్; 8-00 ఆం. వా, 8-15 విజయవాడవలె; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు, 1-00 వనితావాణి; 1-30 లలిత్ సంగీత్, వయోలిన్; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 హై. బి. వలె, 2-10 ఉ. వా; 2-20 హై. బి. వలె, 2-30 సమాప్తి.

8-30 బాలానందం; 4-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-20 సరస్ (ఉర్దూ); 7-00 తె. వా; 7-15 ఘజల్; 7-25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7-30 హై. బి. వలె; 7-45 అభిజ్ఞుల అభిప్రాయం; 8-00 ప్రసంగం (ఉర్దూ); 8-10 విరామసంగీతం; 8-15 ఆంగ్లమున; 8-30 ఆంగ్లమున; 8-40 విరామసంగీతం; 8-45 పరిచయపత్రం, 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా, 9-15 ఉ. వా; 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం; 11-05 సమాప్తి.

హైద్రాబాద్-బి

39.42 మీ (8555 కిలోసై)

ఉదయం: 6-30 హై. ఎ. వలె; 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై.)

8-00 హై. ఎ. వలె; 9-0, సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 12-30 హై ఎ. వలె, 2-00 వి. సరస్వతి. వీణ, 2-30 సమాప్తి.

3-30 హై. ఎ. వలె, 4-00 సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై.)

సాయంత్రం: 6-0 హై. ఎ. వలె. 4-20 గ్రామస్థులకు, 7-00 తె. వా, 7-15 గ్రామస్థులకు; 7-30 ప్రసంగం; 7-45 హై. ఎ వలె, 8 00 గానామృతం, 8-15 హై. ఎ. వలె, 9-15 ఆంగ్లమున, 9-30 హై. ఎ. వలె; 11-05 సమాప్తి.

మద్రాస్-బి

211.8 మీ (1420 కిలోసై.)
60.98 మీ (4920 కిలోసై.)

ఉదయం 6-45 మంగళ గానం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సుప్రభాతం (సంస్కృతము); 7-30 తెయిది తిరిప్పుగళ్, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 సమాప్తి.

41.90 మీ (7160 కిలోసై)

మధ్యాహ్నం: 1-00 కదంబం; 1-30 ఆం. వా; 1-40 గీతిమంజరి, 1-50 తె. వా, 2-00 సమాప్తి.

3-00 ఆంగ్లమున; 3-40 పిల్లలకు; 4-30 సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం, 6-00 ఆంగ్లమున వార్తలు, 6-05 ప్రాంతీయ తెయిదిగళ్, 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ (తమిళం), 6-35 వేణువు, 7-00 తె. వా; 7-15 సంగీతమాలు, 7-30 నాటిక, 8-30 ఆంగ్లమున, 8-55 ఆంగ్లమున. 9-00 ఆం వా, 9-15 ఆంగ్లమున, 9-30 ఆంగ్లమున; 9-45 పాశ్చాత్య సంగీతం; 11-00 ఆం. వా; 11-05 సమాప్తి.

ఉచిత సబ్బుపెట్టె
3 లక్స్
టాయ్‌లెట్ సబ్బు
* బిళ్లలు కొన్నప్పుడు

సంపాదకవర్గం: కాళ్లగుడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు), ఏటుకూరు బలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య. విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్: కాళ్లగుడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర అచ్చుపుస్తకాలు, విజయవాడ - 4.